

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక


అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక :75 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 15-03-2026 | పేజీలు :12 | వెల :03/-


నేటి నుంచి టెన్త్ పరీక్షలు



# గిరిశిఖర గ్రామాలకు రోడ్లు

పాడేరు ఏజెన్సీ పర్యటనలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



(అల్లూరి జిల్లా) : రానున్న కాలంలో గిరి శిఖర గ్రామాలన్నింటికీ రోడ్లు వేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ నిధుల మళ్లింపే ఏజెన్సీ వెనుకబాటుకు కారణమని విమర్శించారు. శనివారం ఆయన పాడేరు మండలంలోని మారుమూల గ్రామాల్లో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నందిగరువు గ్రామంలో గిరిజనులతో మాటామంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి సర్కారు పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని పేర్కొన్నారు. గిరిజనుల కష్టాలు వినడానికి, సమస్యలు తీర్చడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకూ తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. 40 గడపలు ఉన్న నందిగరువు గ్రామానికి దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి రోడ్డు వేయించామన్నారు. గిరిశిఖర గ్రామాల్లో గర్భిణులు పడుతున్న ఇబ్బందులు చూడలేక ఏజెన్సీలో డోలీ మోతలు కనిపించకూడదని సంకల్పించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి గ్రామానికీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. 'మీరు ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యే ఏనాడూ మీ ఊరు రాలేదు. మీ కష్టం వినలేదు' అని వైసిపి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును ఉద్దేశించి అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో నిధులు మళ్లించారు తప్పితే, అభివృద్ధి ఊసే లేదని విమర్శించారు.

# ఖర్గ్ ద్వీపంపై అమెరికా భీకర దాడులు



'హర్మూజ్'లో అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు : ట్రంప్ ప్రకటన. దిక్కు తోచకే రష్యా నుంచి చమురు కొనుగోలుకు బతిమలాడుతున్న యుఎస్ : ఇరాన్ మంత్రి ఆరాగ్చి. పశ్చిమాసియాలో యుద్ధం 15వ రోజు మరింతగా ఉద్రిక్తతలు చెలరేగాయి. ముడి చమురు రవాణాకు కీలకమైన ఖర్గ్ ద్వీపంపై అమెరికా సైన్యం విరుచుకుపడింది. ఆ ద్వీపంలోని ప్రముఖ ఇరాన్ సైనిక లక్ష్యాలపై దాడి చేశామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు హర్మూజ్ జలసంధిలో నిలిచిపోయిందని, దాని రవాణాను ఇరాన్ అడ్డుకుంటే తీవ్ర పరిణామాలుంటాయని, ఆ దేశ చమురు నెట్‌వర్క్‌ను పూర్తిగా తుడిచిపెడతామని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో హెచ్చరించారు. ఇది మధ్యప్రాచ్య చరిత్రలోనే అత్యంత శక్తిమంతమైన బాంబు దాడుల్లో ఒకటని ఆయన తెలిపారు. ఇరాన్ 'పూర్తిగా ఓడిపోయిందని', 'ఒప్పందం కోరుకుంటుందని' ట్రంప్ రాసుకొచ్చారు. తమ దేశం కోసం పోరాటం కొనసాగిస్తామని, అమెరికా ఎంత ప్రత్నించినా ఖర్గ్‌లోని స్థావరాలను పూర్తిగా నాశనం చేయలేకపోయిందని ఇరాన్ ప్రకటించింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఆచూకీ చెబితే రూ.92 కోట్లు. ఇరాన్ నూతన సుప్రీం లీడర్ అయతొల్లా మొజ్తబా ఖమేనీతో సహా ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి)కు చెందిన 10 మంది సీనియర్ సైనిక, నిఘా అధికారుల సమాచారం తెలిపిన వారికి 10 మిలియన్ డాలర్ల (రూ.92 కోట్లు) రివార్డును అమెరికా ప్రకటించింది. గతంలో వెనిజులా అధ్యక్షుడు మదురోను కిడ్నాప్ చేయకముందు ఇటువంటి ప్రకటనే అమెరికా చేసిన సంగతి తెలిసిందే.

# కార్ల్‌మార్క్స్‌కు ఘన నివాళి



న్యూఢిల్లీ : 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి.. పోరాడితే పోయేదేమీ లేదు. బానిస సంకెళ్ల తప్ప' అంటూ శ్రామికలోకానికి పిలుపునిచ్చి సమ సమాజ నిర్మాణానికి మార్గం చూపిన కార్ల్ మార్క్స్ మహాశయుడి 143వ వర్ధంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) శనివారం నాడు ఘన నివాళులర్పించింది. న్యూఢిల్లీలోని సిపిఎం ప్రధానకార్యాలయం ఎకె గోపాలన్ భవన్‌లో పార్టీ ప్రధానకార్యదర్శి ఎంఎ బేబీ, పొలిట్‌బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు, అరుణ్ కుమార్, విజూ కృష్ణన్, కేంద్ర కమిటీ సభ్యులు రాజేంద్ర శర్మ, వి మురళీధరన్ తదితరులు మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

# 'బిపిసిఎల్' ప్రాజెక్టుకు ఎదురుదెబ్బ




నెల్లూరు జిల్లాలోని రామాయపట్నం వద్ద ఏర్పాటు చేయనున్న భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) ప్రాజెక్టుకు మంత్రివర్గ కమిటీ బ్రేక్ వేసింది. ప్రజలను, ప్రజా ప్రతినిధులను, రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎవరినీ ప్రజాభిప్రాయసేకరణకు రానివ్వకుండా అంతా కంపెనీ ప్రతినిధులతో తూతూ మంత్రంగా నిర్వహించిన సేకరణకు ఎదురుదెబ్బతగలింది. 30 రోజుల్లో మళ్లీ ప్రజల అభిప్రాయాలు తీసుకొని పూర్తి నివేదక పంపాలని మంత్రివర్గ కమిటీ ఆదేశాలు జారీ చేసింది. ప్రజల ముందు పూర్తి సమాచారం పెట్టి ఆమోదం తీసుకోవాలని చెప్పడంతో కంపెనీ ప్రతినిధులు కుయ్యో.. మొర్రో అంటున్నారు. ప్రజలకు కంపెనీ గురించి కనీస సమాచారం ఇవ్వకుండా అంతా గోప్యంగా జరిపి ఇప్పటి వరకు నివేదక ఇవ్వలేదు.బిపిసిఎల్ కంపెనీ రామాయపట్నం కేంద్రంగా పెట్రోల్ రీఫైనల్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది.. ఇందుకోసం 6000 ఎకరాలు భూసేకరణ పూర్తి చేసి కంపెనీ ప్రతినిధులకు అధికారులు అప్పగించారు. చేవూరు, రావూరు, ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న ప్రాజెక్టుకు 2025 డిసెంబర్‌లో ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించారు. ఇందులో ఎపి పొల్యూషన్‌వీ కంట్రోల్ బోర్డు (ఎపిపిసిబి) ప్రతినిధులు హాజరయ్యారు. ఆరోజు గ్రామస్తులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, పర్యావరణ వేత్తలను ఎవరినీ అటు వైపు రానివ్వకుండా తమకు అనుకూలమైన వ్యక్తులు, కంపెనీ ప్రతినిధులు, అధికారపార్టీ ఎంఎల్ఎ అనుచరులతో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేశారు.

# సోనమ్ వాంగ్‌చుక్‌పై ఎన్ఎస్ఎ కేసు ఎత్తివేత



న్యూఢిల్లీ : సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను విడుదల కానున్నారు. ఆయనపై నిర్బంధాన్ని వెంటనే ఎత్తేయాలని కేంద్రం నిర్ణయించింది. ఆరు నెలల క్రితం ఆయనను ప్రభుత్వం అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఆరు నెలల తర్వాత ఆయన జైలు నుంచి విడుదల కానున్నారు. జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఎ) కింద ఆయనను అరెస్టు చేశారు. లావీ+ఎలో అల్లర్ల నేపథ్యంలో సోనమ్ వాంగ్‌చుక్‌ను ప్రభుత్వం అదుపులోకి తీసుకుంది. లడఖ్‌లో శాంతి, స్థిరత్వం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్ని వర్గాలతో నిర్మాణాత్మక చర్చలు నిర్వహించే ఉద్దేశంతో ఉన్నట్టు ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది.

# ఎల్పిజి ట్యాంకర్లకు గ్రీన్‌సిగ్నల్




హర్మూజ్ జలసంధిలో చిక్కుకుపోయిన రెండు నౌకలకు అనుమతి. భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకుంటాం : ఇరాన్ దేశవ్యాప్తంగా గ్యాస్ సంక్షోభం ముంచుకొస్తున్న సమయంలో ఇరాన్‌తో ఒప్పందం కుదిరింది. దీంతో హర్మూజ్ జలసంధి మీదుగా ప్రయాణించేందుకు భారత్‌కు చెందిన రెండు ఎల్పిజి (వంట గ్యాస్) ట్యాంకర్లను ఇరాన్ అనుమతించింది. భారత పతాకం ఉన్న శివాలిక్, నందాదేవి అనే రెండు ఇంధన నౌకలు శనివారం హర్మూజ్ జలసంధిని దాటాయి. జలసంధిలో భారత్ జెండాలున్న 28 నౌకలు చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

# యుద్ధోన్మాదం -అమెరికా మెరైన్ దళాలు

ఇరాన్ : ఇరాన్ పై అమెరికా యుద్ధోన్మాదం ప్రారంభమై దాదాపు రెండు వారాలు గడుస్తున్న నేపథ్యంలో అమెరికా తన సైనిక బలగాలను భారీగా పెంచింది. ఇరాన్‌పై పట్టు సాధించేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. మిడిల్ ఈస్ట్‌కు అమెరికా మెరైన్ కమాండోలను తరలించింది. సముద్ర మార్గంలో మెరైన్ దళాలను మోహరించింది.

# 19న గద్దర్ సినిమా అవార్డులు



తెలంగాణా సినిమా గద్దర్ అవార్డులు-2025 ప్రదానోత్సవం ఈనెల 19న ఉగాది రోజున హైదరాబాద్‌లో జరగనుంది. వేడుకకు హాజరు కావాలని టాలీవుడ్ ప్రముఖ నటుడు చిరంజీవిని టీఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు కలిసి కలిశారు. ప్రదానోత్సవానికి ఆయన్ను ఆహ్వానించారు. కొద్దిరోజుల క్రితమే అవార్డు విజేతలను జ్యూరీ కమిటీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ నేషనల్ అవార్డుకు చిరంజీవి ఎంపికయ్యారు. ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి, ఉత్తమ హీరో నాగచైతన్య (తండేల్), ఉత్తమ నటి రష్మిక (ది గర్ల్ ఫ్రెండ్) అవార్డులను అందుకోనున్నారు. చిరంజీవిని కలిసిన వారిలో టీఎఫ్‌డీసీ ఎండీ ప్రియాంక కూడా ఉన్నారు.

# గ్యాస్‌పై ఆందోళన వద్దు



రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రివర్గ ఉపసంఘం పేర్కొంది. అమెరికా, ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలోని పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం నియమించిన విషయం తెలిసిందే. ఈ ఉపసంఘంలోని మంత్రులు పయ్యావుల కేశవ్ (ఆర్థిక శాఖ), కె అచ్చెన్నాయుడు (వ్యవసాయ శాఖ), నాదెండ్ల మనోహర్ (పౌరసరఫరాల శాఖ) వారి శాఖలతో పాటు పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖలతో శనివారం విజయవాడలో సమీక్ష నిర్వహించారు.

# సంక్షోభం అంచున రవాణ వ్యవస్థ



భారత్ తన టిజియు అవసరాల్లో దాదాపు 60 శాతం దుబారు, ఈజిప్ట్ దేశాల నుంచే దిగుమతి చేసుకుంటోంది. కాగా.. ఇరాన్ యుద్ధం కారణంగా షిప్పింగ్ మార్గాల్లో ఎదురవుతున్న అడ్డంకులు, ఆకాశాన్ని తాకుతున్న ఇన్సూరెన్స్, రవాణ ఛార్జీలు దిగుమతిదారులను వెనక్కి తగ్గేలా చేస్తున్నాయి. రవాణా ఛార్జీల పెరుగుదలకు తద్వారా ద్రవ్యోల్బణానికి దారితీసే అవకాశం ఉంది.

## ప్రముఖ న్యాయవాది రామచంద్రా రావు ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక

నేను పొందె అనిర్వచనీయమైన అనుభూతి కోసం ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందు ఇస్తాను-రామచంద్రా రావు.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల ప్రముఖ న్యాయవాది, బిసి కార్పొరేషన్ మాజి డైరెక్టర్ వి. రామచంద్రా రావు గత పంద్రెండేళ్ళుగా తన నివాసం దగ్గర ఉన్న మస్జిద్-ఎ-హుదా, పోలీస్ లైన్ మస్జిద్ లో ముస్లింలకు ఉపవాస విరమణ చేయించి, ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి తానూ స్వయానా పాల్గొంటారు. ఈ నేపధ్యంలో ఈ సంవత్సరం కూడా పోలీస్ లైన్ మస్జిద్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామీ హింద్ నంద్యాల శాఖ అధ్యక్షులు అబ్దుల్ సమద్, ముస్లీం జేఎసి గౌ. అధ్యక్షులు అబులైస్, మస్జిద్ కమిటి ప్రెసిడెంట్ మాలి బాషా (ఫకృద్దీన్), ఖిద్మత్ సొసైటీ మేనేజర్ ముహమ్మద్ ఫయాజ్, జమాత్ నాయకులు షఫీ, అబ్బాస్ అలీ, న్యాయవాదులు బాలహాజి, సుహేల్ రాణా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్ర రావుగారు మాట్లాడుతూ తన తండ్రిగారు కీ. శే.సుబ్బరాయుడు కోరిక మేరకు ఓ సారి ఇఫ్తార్ విందు ఇచ్చానని, కల్మషం లేని ముస్లిం సోదరులు నిరాడంబరంగా చేసుకొనే ఆరాధనలు మరి ముఖ్యంగా తనకు ఆనందాన్ని, అనుభూతిని కలిగిస్తాయని అందుకే ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందు ఇస్తుంటానన్నారు. అబ్దుల్ సమద్ మాట్లాడుతూ రామచంద్రారావు గొప్ప మనసుతో తమకు ఆహ్వానిస్తుంటారని, ఆయన ఉదార మనసుతో ఇచ్చే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా, లౌకికత్వానికి నిదర్శనంగా నిలబడుతుందని అభినందించారు. నేటి సమాజంలో ఇలాంటి కలయికలు, వేడుకలు ఆదర్శంగా నిలుస్తాయన్నారు.

## ముజఫర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన నూజ స్పెషల్ ఆఫీసర్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

పదవ తరగతి ప్రభుత్వ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, ప్రశాంతమైన చిత్తంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని నూజ స్పెషల్ ఆఫీసర్, మండల విద్యాశాఖాధికారి ఎం. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం ఆయన స్థానిక ముజఫర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, మొదటిసారి పబ్లిక్ పరీక్షలు రాస్తున్నందున విద్యార్థుల్లో సహజంగా ఉండే ఒత్తిడిని అధిగమించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అనుసరించాల్సిన నిబంధనలు, సమయ పాలన మరియు సమాధాన పత్రాలను నింపే విధానంపై విద్యార్థులకు కీలక అవగాహన కల్పించారు. పరీక్షా కేంద్రంలో ఏమాత్రం టెన్షన్ పడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని విద్యార్థులను అభినందించారు. అనంతరం, విద్యార్థులకు పరీక్షల సన్నద్ధత కోసం అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వీరేశప్ప, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయునిలో అతిథి వసతి గృహ నిర్మాణమునకు ఒక లక్ష విరాళం

ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.

పల్లె వెలుగు పాణ్యం.



ప్రముఖ శైవక్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అతిథి వసతి గృహ నిర్మాణమునకు ఒక లక్ష రూపాయలు శనివారం భక్తులు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. నంద్యాల నూనెపల్లెకు చెందిన కే. చంద్రమోళి, నాగలక్ష్మి దంపతులకు శ్రీ స్వామివారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 1 లక్ష విరాళంగా సమర్పించారు. వారికి ఆలయ మర్యాదతో అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి, శాలువాలు, పూలమాలలు, శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి, కంకణ ధారణ, ప్రసాదము, స్వామివారి చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, నారాయణ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, దాతల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మాఫియాపై 'వజ్రప్రహార్'.. కర్నూలులో ఖాకీల గర్జన





బుధవారపేటను చుట్టుముట్టిన 50 మంది పోలీసులు.. మెగా కార్డన్ సెర్చ్‌తో అల్లాడిన అసాంఘిక శక్తులు.

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాష్ట్రంలో మాదకద్రవ్యాల మూలాలను పెకిలించివేయడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం, పోలీస్ యంత్రాంతం చేపట్టిన 'ఆపరేషన్ వజ్రప్రహార్' శనివారం కర్నూలులో ఉగ్రరూపం దాల్చింది. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ ఐపీఎస్ పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో కర్నూలు నగరం అట్టుడికింది. బుధవారపేట పరిసర ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకుని అణువణువూ గాలించారు. నేరస్థుల గుండెల్లో రైళ్లు.. తెల్లవారుజాము నుంచే మెరుపు దాడులు శనివారం తెల్లవారుజామున కర్నూలు టౌన్ డీఎస్పీ జె. బాబు ప్రసాద్ నేతృత్వంలో 50 మంది పోలీసు అధికారులు, సిబ్బంది బుధవారపేటపై విరుచుకుపడ్డారు. అనుమానిత ప్రాంతాలు, అద్దె ఇళ్లు, స్టూడెంట్ హాస్టళ్లు, లాడ్జీలు మరియు పాత నేరస్థుల స్థావరాలను జల్లెడ పట్టారు. ముఖ్యంగా గతంలో గంజాయి, నార్కోటిక్ కేసుల్లో ఉన్న ముద్దాయిల ఇళ్లలో సోదాలు నిర్వహించి, వారి ప్రస్తుత కదలికలపై ఆరా తీశారు. ఆపరేషన్ రిపోర్ట్: గణాంకాలు ఇవే! ఈ మెగా కార్డన్ సెర్చ్‌లో పోలీసులు సాధించిన పురోగతి: వ్యక్తుల తనిఖీ: 120 మంది అనుమానితులను క్షుణ్ణంగా విచారించారు. వాహనాల తనిఖీ: 50 వాహనాలను సోదా చేసి, సరైన పత్రాలు లేని 10 వాహనాలను సీజ్ చేశారు. రౌడీ షీటర్లకు హెచ్చరిక: రౌడీ షీటర్లను, సస్పెక్ట్ షీట్ ఉన్న వ్యక్తులను స్పాట్‌కు పిలిపించి పోలీస్ స్టైల్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "యువత భవిష్యత్తును చిదిమేసే గంజాయి, డ్రగ్స్ వ్యాపారులపై కనికరం చూపే ప్రసక్తే లేదు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఈ మహమ్మారిని అంతం చేసే వరకు మా పోరాటం ఆగదు." జె. బాబు ప్రసాద్, కర్నూల్ టౌన్ డీఎస్పీ ప్రజలారా మేల్కొనండి.. 1972కు ఫోన్ చేయండి! డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. సోదాల అనంతరం పోలీసు సిబ్బంది, స్థానికులు కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా 'వజ్రప్రహార్ ప్రతిజ్ఞ' చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు 3వ పట్టణ సీఐ శేషయ్య, ఎస్సైలు మరియు భారీ ఎత్తున పోలీస్ బలగాలు పాల్గొన్నాయి. ఈ మెరుపు దాడితో నగరంలోని అసాంఘిక శక్తుల్లో వణుకు మొదలైంది.

# బ్రహ్మంగారి మఠం అభివృద్ధిపై మంత్రి ఆనంకు వినతి

స్వామి వారి నివాస గృహాన్ని పునర్నిర్మించాలి: కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ టీటీడీ నుంచి పట్టువస్త్రాలు సమర్పించాలని కోరిన విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రముఖ పుణ్యక్షేత్రం, ఆధ్యాత్మిక నిలయం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం అభివృద్ధి మరియు ఆచార వ్యవహారాలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వారికి వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం తాడేపల్లిలోని మంత్రి నివాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. కూలిపోయిన స్వామి వారి నివాసం: తక్షణ పునర్నిర్మాణానికి విజ్ఞప్తి(గతంలో సంభవించిన తుఫాను ధాటికి బ్రహ్మంగారి మఠంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి వారి పురాతన నివాస గృహం కూలిపోయిన విషయాన్ని ఈ సందర్భంగా చైర్ పర్సన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, ఆ చారిత్రక కట్టడాన్ని తక్షణమే పునర్నిర్మించాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. టీటీడీ పట్టువస్త్రాల సమర్పణపై కోరిక బ్రహ్మంగారి మఠంలో అత్యంత వైభవంగా జరిగే కార్యక్రమాలకు తిరుమల తిరుపతి దేవస్థానం (ఱఱ) తరపున పట్టువస్త్రాలు సమర్పించే సంప్రదాయాన్ని కొనసాగించాలని పార్వతమ్మ కోరారు. ముఖ్యంగా: శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి - మాతా గోవిందమాంబ గార్ల కల్యాణోత్సవం. స్వామి వారి ఆరాధనోత్సవాలు. శ్రీ మాత ఈశ్వరి దేవి ఆరాధనోత్సవాలు. పై పవిత్ర కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున, టీటీడీ ద్వారా పట్టువస్త్రాలు అందజేయాలని వారు విన్నవించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ డెమోక్రసీ ఏపీ కన్వీనర్ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ (వీ.ఱ), విజయవాడ



పశ్చిమ నియోజకవర్గ టీడీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కుప్పిలి నాగబాబు, సుతారు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమం మరియు మఠం అభివృద్ధిపై మంత్రి చూపిన సానుకూలత పట్ల ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది.

# ఆకాశాన్నంటుతున్న గ్యాస్ ధరలు.. సామాన్యుడికి తప్పని తిప్పలు

నంద్యాలలో సిపిఐ, మహిళా సమాఖ్య ధర్నా.. గ్యాస్ కొరతను నివారించాలని డిమాండ్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్యుడి వంటిల్లు మంటెక్కుతోంది. ఇప్పటికే నిత్యావసరాల ధరలు చుక్కలనంటుతుంటే, పెంచిన వంట గ్యాస్ ధరలు సామాన్య, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, మార్కెట్‌లో నెలకొన్న గ్యాస్ కృత్రిమ కొరతను నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ సర్కిల్ వద్ద సిపిఐ, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి. లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, జిల్లా నాయకుడు మురళీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ పరిస్థితుల సాకుతో దేశంలో గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరచడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు. ఈ ధరల పెరుగుదల ప్రభావం కేవలం ఇళ్లకే పరిమితం కాలేదని, చిరు వ్యాపారులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చిన్న హోటళ్లు నడుపుకునే వారు గిట్టుబాటు కాక తమ జీవనాధారాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఉగాది, రంజాన్, ఈస్టర్ వంటి పండుగల వేళ వంటింట్లో గ్యాస్ లేకపోవడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. కొన్ని గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయని, దీనిపై యంత్రాంగం నిఘా ఉంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం గురించి గొప్పలు చెబుతున్నా, పెరిగిన గ్యాస్ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించి సబ్సిడీ ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ప్రస్తుతం ప్రజల్లో నెలకొన్న గ్యాస్ కొరత భయాందోళనలను తొలగించి, నిరంతర సరఫరా జరిగేలా చూడాల్సిన బాధ్యత అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ధరలు తగ్గించని పక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, సిపిఐ నాయకులు ధనుంజయ్, రమిజాబీ, సరోజమ్మ, సునీతా, రవణమ్మ, చిట్టెమ్మ, రాములమ్మ, వసుంధర, విజయశాంతి, రవి, గోకరి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో రెండు రోజుల టీవీ టెక్నీషియన్ శిక్షణా శిబిరం ప్రారంభం





**ఎస్.ఆర్.ఎం. విశ్వవిద్యాలయ సహకారంతో**

**శిక్షణ శిబిరం ప్రారంభించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి ,డాక్టర్ రవి కృష్ణ.**

**శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న నిపుణులు సయ్యద్ ఇక్బాల్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్, టీవీ టెక్నీషియన్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో, అమరావతి ఎస్.ఆర్.ఎం. విశ్వవిద్యాలయ సహకారంతో,నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ నిర్వహణలో శనివారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల స్వామి వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా టివి టెక్నీషియన్లకు రెండు రోజుల సాంకేతిక శిక్షణా తరగతుల శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎలక్ట్రానిక్, టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న నిపుణులు సయ్యద్ ఇక్బాల్ అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజలను చేసి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ముందుగా టీవీ ని కనుగొన్న బైర్డ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ టీవీ సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను తెలుసుకోవడం ద్వారా తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి టీవీ టెక్నీషియన్ కి ఇది గొప్ప అవకాశం అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక నైపుణ్య శిక్షణ పొంది టీవీలు రిపేర్ కి వచ్చినప్పుడు లోపం ఎక్కడుందో సరిగా గుర్తించి, సత్వరమే తయారు చేసి ఇవ్వడం ద్వారా టెక్నీషియన్స్ పై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందన్నారు. టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యుల కుటుంబాలకు మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహిస్తామని, వారి సంక్షేమానికి, అభివృద్ధికి స్థానిక మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ సహకారం అందేలా కృషి చేస్తామన్నారు. టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన రెడ్డి, నంద్యాల జిల్లా సంఘం అధ్యక్షులు కన్నయ్య మాట్లాడుతూ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ముందుగా కర్నూలు, నంద్యాల జిల్లాలలో ప్రారంభించడం సంతోషకరమన్నారు. శిక్షణ ఇస్తున్న సాంకేతిక నిపుణులు సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ టెలివిజన్ లు ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికతతో రూపాంతరం చెందుతున్నాయని తదనుగుణంగా వాటి గురించి అవగాహన పెంచుకోవడం ప్రతి టీవీ టెక్నీషియన్ కి ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,శిక్షణ ఇస్తున్న సాంకేతిక నిపుణులు సయ్యద్ ఇక్బాల్,రాష్ట్ర అసోసియేషన్ కోశాధికారి రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్ సంఘం అధ్యక్షులు కన్నయ్య, నంద్యాల టౌన్ సంఘం అధ్యక్షులు జయపాల్,ఆడియో విజువల్ సాంకేతిక నిపుణులు వెంకటేశ్వర రెడ్డి,ఎస్.ఆర్.ఎం. విశ్వవిద్యాలయ ప్రతినిధి సాగర్, సందీప్, శివ యాదవ్, వీరా రెడ్డి, రహీమ్ బైగ్, ఎల్లా గౌడ్ , , జిల్లా నలుమూలల నుండి వచ్చిన రెండు వందల మంది పైగా టీవీ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# మార్చి 15న జరిగే ఎఫ్ ఎల్ ఎన్ ఏ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్చి 15న నిర్వహించబడనున్న "ప్రాథమిక చదువు మరియు సంఖ్యా నైపుణ్యాల అంచనా పరీక్ష" )ను జిల్లావ్యాప్తంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా మరియు మండల స్థాయి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,62,235 మంది అభ్యాసకులను ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేసినట్లు తెలిపారు. వీరి కోసం జిల్లాలో 1,368 పరీక్షా కేంద్రాలను గుర్తించగా, ప్రాథమిక పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో ఇన్విజిలేటర్లుగా అంగన్వాడీ టీచర్లు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను నియమించినట్లు వెల్లడించారు. ఈ పరీక్ష మార్చి 15న ఉదయం 10.00 గంటల



నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించబడుతుందని, అభ్యాసకులు తమకు అనుకూలమైన సమయంలో పరీక్షకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మంచినీటి సదుపాయం, శానిటేషన్ వంటి మౌలిక వసతులను తప్పనిసరిగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొదుపు సంఘాలు, శ్రామిక సంఘాల ద్వారా ప్రతి అభ్యసకునికి పరీక్షపై విస్తృతంగా అవగాహన కల్పించి, అందరూ తప్పనిసరిగా పరీక్షకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవోలు, ఏపీఎంలు మరియు ఇతర సంబంధిత అధికారులు సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్ష అనంతరం సమాధాన పత్రాలను సరిచేసి అవార్డ్ షీట్లలో మార్కులు నమోదు చేసి, వాటిని వెల్ఫేర్ అసిస్టెంట్లకు అందజేసి సంబంధిత యాప్‌లో అప్లోడ్ చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. పరీక్షలో చదవడం, రాయడం, లెక్కలు అనే మూడు విభాగాల్లో ప్రతి ఒక్కటికి 50 మార్కులు చొప్పున మొత్తం 150 మార్కులు ఉంటాయని తెలిపారు. ప్రతి విభాగంలో కనీసం 17 మార్కులు సాధించిన అభ్యాసకులను ఉత్తీర్ణులుగా పరిగణిస్తారని, అదనంగా 5 గ్రేస్ మార్కులు కూడా వర్తిస్తాయని వివరించారు. అన్ని మండలాలకు నియమించిన స్పెషల్ ఆఫీసర్లు మార్చి 15న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు తమ మండలాల్లో ఉండి పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తూ, అభ్యసకులు అందరూ పరీక్ష రాసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్, జడ్పీ సీఈఓ, డీఆర్‌డీఏ పీడీ, ఎస్ ఈ ఆర్ పి పీడీ, మెప్మా పీడీ, ఐసీడీఎస్ పీడీ, డీఈఓ, డిప్యూటీ సీఈఓ, డీపీఓ, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఏపీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సీఎంఎంలు మరియు వయోజన విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కార్చిడ్ ల్యాండ్ స్టోరీస్ పుస్తకావిష్కరణ




సహజ సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో సమితి అధ్యక్షులు ఎన్కె బాబు అధ్యక్షతన స్కార్చిడ్ ల్యాండ్ స్టోరీస్ అనే ఆంగ్ల అనువాద పుస్తకం ఆవిష్కరణ స్థానిక ఎన్‌జిఒ హోంలో శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు హాజరయ్యి డాక్టర్ వేణుగోపాలరావు ఆంగ్ల అనువాదం చేసిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ, పుస్తకాలు రాయడం ద్వారా జ్ఞానం కొన్ని తరాలకు అందజేసినట్లు అవుతుందని అన్నారు. ప్రత్యేక అధితి గా పాల్గొన్న, ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు డాక్టర్. టి. విశ్వనాథం మాట్లాడుతూ, అనువాదాలు మూడు రకాలుగా ఉంటాయని, డాక్టర్ బి వేణుగోపాల్ రావు చేసిన అనువాదం, ఒరిజినల్ పుస్తకం ఆత్మ చెడిపోకుండా సౌందర్యంతో కూడి ఉందన్నారు. ఎయు మరో పూర్వ ఆచార్యులు డాక్టర్ వి.సి.సుధీర్ రాజాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.స్వప్న హైందవి, శ్రీకాకుళం మాజీ డిప్యూటీ తాహశీల్దార్ డాక్టర్ యూ. వి.రమణమూర్తి, గాయత్రి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ అలేఖ్య మాట్లాడారు. డాక్టర్ జివిఎస్ జయపాలరావు, ఎంఆర్ డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకులు, దయానంద్ , రచయితలు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో మిన్నంటిన జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

**వీరమహిళల "జై జనసేన, జై పవన్ కళ్యాణ్" గర్జనతో మారుమోగిన వేదిక.**



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



నంద్యాల జిల్లా జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వీరమహిళల "జై జనసేన, జై పవన్ కళ్యాణ్ "గర్జనతో మొదలైన వేడుకలు.జనసైనికులు ,నాయకులు వీరామహిళలు కేక్ కటింగ్ చేసుకొని, మిఠాయి పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రాచమడుగు చందు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర రాజకీయలో మార్పు, సమాజశ్రేయస్సు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎర్పడిన పార్టీ జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు ఉపిరిగా మర్చికొని సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ప్రతి జనసైనికుడికి, వీరమహిళలకు, నాయకులకు అభినందనలు తెలిపారు. నంద్యాల జిల్లా జనసేన పార్టీ బలోపేతానికి రాచమడుగు సోదరులు మరింత బలంగా కృషి చేస్తాం అనీ అలాగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పలు సేవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దేవనగర్ జనసేన నాయకులు రాచమడుగు రాంబాబు, సంజీవరాయుడు,శివశేఖర్,హరిజనవాడ నాయకులు ఠాగూర్,సుంకన్న,చిన్న,సర్దార్ రవి, ఫరూక్ సయ్యద్,ఫయాజ్,దుర్గ ప్రసాద్ వీరామహిళాలు తదితరులు పాల్గొన్నారు..

# గోల్డ్ మెడల్ అందుకున్న వంశీ కృష్ణ





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 14:**

బండి ఆత్మకూరు కు చెందిన ముంతల వంశీకృష్ణ ఎంబిబిఎస్ లో గోల్డ్ మెడల్ ను అందుకున్నారు. శాంతిరాం మెడికల్ కాలేజీలో వంశీకృష్ణ 2020 బ్యాచ్ కి చెందినవారు. 2021 నుండి 2026 వరకు ఐదు సంవత్సరాల కోర్సును పూర్తి చేశారు. ఈ సందర్భంగా శాంతిరాం మెడికల్ కళాశాలలో జరిగిన ఒక సమావేశంలో విజయవాడ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ వైస్ ఛాన్స్ లర్ ఉల్లెల్ల చంద్రశేఖర్, మెడికల్ కళాశాల శాంతి రాముడు చేతుల మీదుగా ఎంబిబిఎస్ గోల్డ్ మెడల్ ను వంశీకృష్ణ అందుకున్నారు.నా తల్లిదండ్రులు ముంతల ఆంజనేయులు, తిరుపతమ్మల ప్రోత్సాహంతోనే ఎంబిబిఎస్ ను పూర్తి చేయడం జరిగిందని వంశీకృష్ణ పేర్కొన్నారు. పేద కుటుంబంలో పుట్టిన తనను తల్లిదండ్రులు వ్యవసాయ పనులు చేసుకుంటూ తాను ఎంబిబిఎస్ పూర్తి చేసేందుకు ఎంతో కష్టపడ్డారని పేర్కొన్నారు. వంశీకృష్ణ ఎంబిబిఎస్ గోల్డ్ మెడల్ ను తీసుకోవడం పట్ల కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# నెల్లూరు బిపిసిఎల్ ప్రాజెక్టుపై మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ




నెల్లూరు జిల్లాలో ప్రతిపాదించిన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రో కెమికల్ సముదాయం ప్రాజెక్టుపై మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ నిపుణుల అప్రైజర్ కమిటీ (ఇఎసి) సూచించింది. ప్రాజెక్టు ప్రతిపాదనలో చేసిన మార్పుల నేపథ్యంలో ప్రజల నుంచి లిఖితపూర్వక అభ్యంతరాలు, సూచనలు స్వీకరించి తదుపరి చర్యలు తీసుకోవాలని కమిటీ పేర్కొంది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడ్లూరు మండలం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టిఒఆర్)లో మార్పులు కోరుతూ బిపిసిఎల్ దరఖాస్తు చేసింది.

# రెహమానియ మసీదు నూతన పాలక మండలి ఏర్పాటు

**నూతన పాలక మండలి ఏర్పాటుకు కృషి చేసిన ఫారుక్ షుబ్లి.**

**ధన్యవాదాలు తెలిపిన నూతన పాలక మండలి సభ్యులు.**

**నూతన కమిటీ సభ్యులు మరియు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్.**






**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని తబ్లీగ్ మర్కజ్ అయిన రెహమానియా మసీదు పాలక మండలి ఏర్పాటు చేసినందుకు టిడిపి కూటమి ప్రభుత్వ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మైనారిటీ శాఖ మంత్రి యన్ యం.డి. ఫరూక్, ఈ విషయాన్ని మైనారిటీ శాఖ మంత్రి, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ మరియు డైరెక్టర్లకు మరియు వక్ఫ్ బోర్డు ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లి మసీదు అభివృద్ధి కోసం పాలక మండలి ఏర్పాటు కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిన ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫారుఖ్ షుబ్లీ ధన్యవాదాలు తెలిపిన నూతన కమిటీ సభ్యులు మరియు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ఎ. నూర్ అహ్మద్. అధ్యక్షులుగా యస్. అబ్దుల్ గఫూర్, ఉపాధ్యక్షులు యమ్.యమ్.ఇలియాస్, కార్యదర్శి రాంపురం నబీ సాబ్, సహ కార్యదర్శి అబ్దుల్ సుభాన్ సాహెబ్, కోశాధికారి ఇమ్రాన్, సభ్యులుగా పోలీసు అమానుల్లాహ్, హలీం సిద్దిఖీ, యం.యం.డి. ఫారుఖ్, నజీర్ బాషా నియమితులయ్యారు. గత వైసిపి ప్రభుత్వంలో ఐదేళ్లపాటు వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మరియు డైరెక్టర్ల నియామకం చేపట్టక పోవడంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లిం ధార్మిక స్థలాల అభివృద్ధికి విఘాతం కలిగింది మరియు మైనారిటీల అభివృద్ధి పట్ల గత ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం వహించింది. దానికి భిన్నంగా నూతన ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆఘమేఘాల మీద వక్ఫ్ బోర్డు లో పదవులన్నీ భర్తీ చేసి మైనారిటీల అభివృద్ధికి బంగారు బాట వేసినందుకు రాష్ట్ర ముస్లిం మైనారిటీలు సీయమ్ మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నారని నూర్ అహ్మద్ హర్షం వ్యక్తం చేశారు. టిడిపి కూటమి, చంద్రబాబు పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని మైనారిటీల సంక్షేమం బాబు తోనే సాధ్యం అన్నారు. చంద్రబాబు విజన్ సాకారం కోసం ఫారుఖ్ షుబ్లీ అధ్యక్షతన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు సైనికుల్లా పనిచేసి ప్రజా సమస్యలు తీర్చటానికి కృషి చేస్తున్నారని నూర్ అహ్మద్ స్పష్టం చేశారు. రెహమానియా మసీదు అభివృద్ధి కోసం ప్రభుత్వం సహకారం అందించాలని నూర్ అహ్మద్ మరియు పాలక మండలి సభ్యులు కోరారు.

# జర్నలిజంలో స్వర్ణ పథకాలు సాధించిన ఆదోని కుసుమం

**తస్లీమా కు అభినందలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**





**ఆదోని (పల్లె వెలుగు):**

యోగి వేమన విశ్వవిద్యలయం నుండి జర్నలిజం లో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదగా స్వర్ణ పతకం పొందిన సోదరి ఎస్.కే తస్లీమా కు స్వయాన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి ఇంటికి వెళ్ళి శు భాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా ఒక అమ్మాయి అయి ఉండి కూడా ఎంతో కష్ట పడి ఎన్నో రాత్రులు నిద్ర వదులు కొని ఈరోజు 2 గోల్డ్ మెడల్ లు సాధించటం దీనికి సహకరించిన తల్లిదండ్రుల కృషి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అదే విధంగా మైనారిటీ సమాజం లో ఉన్న బాలికలను ప్రతి ఒక్కరు చదివించాలని ఆకాంక్షించారు. అదే విధాశీగా మీ గళాన్ని మహిళల అభ్యున్నతికి మరియు సమాజం లో జరుగుతున్నటువంటి అన్యాయాల పై మీ కలం తో పోరాడాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# పనితీరు మెరుగుపరుచుకుని జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి

**ప్రతి శాఖ సమన్వయంతో లక్ష్యాల సాధనకు కృషి చేయాలి. ప్రజల సంతృప్తి శాతాన్ని మెరుగుపరచండి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**






జిల్లా సమగ్ర అభివృద్ధి సాధనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనితీరును మరింత మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సానుకూలత, ముఖ్య అభివృద్ధి సూచికలు, నియోజకవర్గాల ప్రత్యేక సమస్యలపై జిల్లాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. **జిల్లా ర్యాంకింగ్‌లో ముందంజ** రాష్ట్రంలోని 28 జిల్లాలను పనితీరు ఆధారంగా నాలుగు వర్గాలుగా విభజించగా, నంద్యాల జిల్లా కాంపోజిట్ ర్యాంకింగ్‌లో 6వ స్థానంలో నిలిచి “లీడర్స్” కేటగిరీలో స్థానం సంపాదించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పురోగతిని మరింత వేగవంతం చేసి రాబోయే సమీక్షలలో ఇంకా మెరుగైన స్థానాన్ని సాధించేలా అన్ని శాఖలు కృషి చేయాలని సూచించారు. **జిల్లా ఆర్థిక వృద్ధికి ప్రణాళికలు** రాష్ట్ర స్థాయి ఆర్థిక వృద్ధిలో నంద్యాల జిల్లా వాటాను పెంచేందుకు వివిధ రంగాల్లో సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గతంలో జిడిపి సహకారంలో 22వ స్థానంలో ఉన్న జిల్లా ప్రస్తుతం 18వ స్థానానికి చేరుకోవడం ప్రగతిని సూచిస్తుందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో జిల్లా ఆర్థిక వృద్ధిని మరింత పెంచే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. **వ్యవసాయ రంగంలో గణనీయమైన పురోగతి** జిల్లాలో వ్యవసాయ రంగంలో సానుకూల పురోగతి నమోదైందని కలెక్టర్ వివరించారు. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయం గత ఏడాది రూ.4,400 కోట్ల నుండి ఈ ఏడాది సుమారు రూ.7,500 కోట్లకు పెరిగినట్లు తెలిపారు. సాగు విస్తీర్ణం కూడా గణనీయంగా పెరగడంతో పాటు బీడు భూములను సాగులోకి తీసుకురావడం మరియు ద్విపంట సాగు ప్రోత్సాహం వంటి చర్యలు ఈ వృద్ధికి దోహదపడ్డాయని చెప్పారు. **ఉద్యానవన రంగం అభివృద్ధి** ఉద్యానవన (హార్టికల్చర్) రంగం జిల్లాకు ముఖ్య ఆదాయ వనరుగా మారిందని, ప్రస్తుతం ఈ రంగం ద్వారా సుమారు రూ.7,000 కోట్ల ఆదాయం లభిస్తున్నట్లు తెలిపారు. రైతులకు అధిక లాభదాయక పంటలు, ఆధునిక సాగు విధానాలు మరియు విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించి ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. **ప్రజా సేవల నాణ్యతకు ప్రాధాన్యం** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ప్రజలకు సులభంగా చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పెన్షన్లు, రేషన్ పంపిణీ, సంక్షేమ సేవలు మరియు ప్రజా సేవల అమలులో పారదర్శకత, సమయపాలన, మర్యాదపూర్వక సేవలు అందించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. **ప్రజా సౌకర్యాల మెరుగుదల** రవాణా, రోడ్లు, ప్రజా రవాణా సదుపాయాలు, పౌరసరఫరాలు, అన్న క్యాంటీన్లు వంటి సేవల్లో సమయపాలన, పరిశుభ్రత మరియు సేవా నాణ్యతను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు అందించే సేవలు సమర్థవంతంగా ఉండేలా శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వంలోని 33 శాఖల పనితీరుపై ప్రజల అభిప్రాయాలను సేకరించినప్పుడు కొన్ని శాఖల్లో ప్రజల సంతృప్తి కేవలం 35 శాతం మాత్రమే వుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన గూగుల్ షీట్‌లో టాప్ 10 ఉత్తమ మరియు అత్యల్ప పనితీరు కనబరుస్తున్న శాఖల వివరాలు నమోదు చేయాలని సూచించారు. అలాగే ఎన్.టి.ఆర్ భరోసా కింద జిల్లాలో సుమారు 2,16,000 మంది లబ్ధిదారులకు ప్రతి నెల దాదాపు రూ.100 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ చేస్తున్నప్పటికీ, ప్రజల నుంచి 91 శాతం మాత్రమే సానుకూల స్పందన వస్తోందన్నారు. లోపాలను సరిదిద్ది ప్రజల సంతృప్తిని 98 శాతం పైగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సుమారు 90 శాతం మంది మాత్రమే రేషన్ తీసుకుంటున్నారని, మిగిలిన 10 శాతం మంది ఎందుకు రేషన్ పొందడం లేదో క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వలస వెళ్లిన వారు గుంటూరు వంటి ఇతర ప్రాంతాల్లో రేషన్ పొందే సౌకర్యం ఉన్నప్పటికీ, జిల్లాలో పంపిణీ శాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం రేషన్ పంపిణీపై ప్రజల సంతృప్తి స్థాయి 84 శాతం మాత్రమే ఉందన్నారు. ఏపీఎస్ఆర్‌టిసి సేవల పనితీరును 90 శాతం కంటే ఎక్కువ స్థాయికి తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని రీజినల్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. అన్న క్యాంటీన్ల విషయంలో సమయపాలన, పరిశుభ్రత, వేడి ఆహారం వడ్డించడం వంటి అంశాలు సానుకూలంగా ఉన్నప్పటికీ, నంద్యాలలో సెంట్రలైజ్డ్ కిచెన్ లేకపోవడంతో కర్నూలు లేదా కడప నుంచి ఆహారం రావడం వల్ల కొన్నిసార్లు వేడి తగ్గిపోవడం, వడ్డనలో ఆలస్యం జరుగుతున్నట్లు తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో క్యాంటీన్ల స్థలాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించారు. కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో ఫీడ్‌బ్యాక్ రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా తక్కువ రేటింగ్ ఉన్న మొదటి 10 విభాగాలు (బాటమ్-10) మరియు 75 శాతం కంటే తక్కువ రేటింగ్ పొందిన శాఖలను గుర్తించి వాటి పనితీరును మెరుగుపరచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీఎస్ఆర్టిసి బస్ స్టేషన్లు, ఆర్ఓఆర్ సర్వే, పాట్‌హోల్స్, ట్రాన్స్‌పోర్ట్ ట్యాక్స్, వాహనం, యూరియా, ఇసుక, ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు సారథి సేవలు ఉన్నట్లు తెలిపారు. అలాగే మైనారిటీ వెల్ఫేర్, టెంపుల్ సర్వీసెస్, ఏసీ ఎండోమెంట్స్, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్, శానిటేషన్ (ఎంఏ & యూడీ), కాలేజియేట్ ఎడ్యుకేషన్, హౌసింగ్, రిజిస్ట్రేషన్స్ మరియు ప్రభుత్వ ఆసుపత్రులు కూడా తక్కువ పనితీరు కనబరుస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. తక్కువ రేటింగ్ పొందిన అన్ని శాఖలు తమ పనితీరును మెరుగుపరచి ప్రజల నుంచి సానుకూల స్పందన పొందేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విద్య మరియు సామాజిక రంగాలపై దృష్టి పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, ఉపాధ్యాయుల హాజరు, బోధన నాణ్యత, విద్యార్థుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు మరియు ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థుల అభ్యాస పురోగతిని తల్లిదండ్రులకు సమయానుకూలంగా తెలియజేయాలని తెలిపారు. శాఖల పనితీరు విశ్లేషణ జిల్లాలోని వివిధ శాఖల పనితీరును కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ఆధారంగా విశ్లేషించి గ్రేడింగ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మంచి పనితీరు కనబరుస్తున్న శాఖలను అభినందిస్తూ, ఇతర శాఖలు కూడా ఉత్తమ ప్రమాణాలను సాధించేలా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని 50 శాఖల పనితీరును విశ్లేషించి వాటికి గ్రేడింగ్ ఇచ్చారని, సహకార, అటవీ మరియు ఆహార శుద్ధి శాఖలు అత్యల్ప పనితీరుతో ‘సి’ గ్రేడ్‌లో నిలిచాయన్నారు. మత్స్యశాఖ, సెకండరీ హెల్త్ మరియు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖలు ‘బి’ గ్రేడ్‌లో ఉన్నాయని, మార్కెటింగ్, పశుసంవర్ధక, ఇంధన, ఇంటర్మీడియట్ విద్య, పౌరసరఫరాలు, ఫైనాన్స్, మైన్స్ అండ్ జియాలజీ, స్వచ్ఛాంధ్ర, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, సాంకేతిక విద్య మరియు సాంఘిక సంక్షేమ శాఖలు ‘ఎ’ మరియు ‘ఎ+’ గ్రేడ్‌లలో నిలిచాయని కలెక్టర్ తెలిపారు. **డేటా ఆధారిత పరిపాలన** పనితీరు అంచనాలకు సంబంధించిన మాస, త్రైమాసిక, వార్షిక డేటాను ఖచ్చితంగా నమోదు చేయాలని, అన్ని శాఖలు సమయానికి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. **ప్రజలతో అవుట్‌రీచ్ కార్యక్రమాలు** ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి అందిన లబ్ధులను వివరించే కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత సమాచారం అందించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# శ్రీశైలంలో జరుగనున్న ఉగాది బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

**క్యూలైన్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ.**

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించండి.**

**భక్తులకు పోలీస్ వారి సూచన అనుసరిస్తూ సురక్షితంగా దైవదర్శనం చేసుకోవాలని విజ్ఞప్తి.**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**





శ్రీశైల క్షేత్రం నందు జరగనున్న ఉగాది బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానానికి విచ్చేయు లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.దేవస్థానం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వివిధ నుండి క్యూ లైన్లు పరిశీలించి భక్తుల భద్రత కొరకు అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే గుడి వెలుపల ఉన్న క్యూ లైన్ల నుండి అమ్మవారి దర్శనం అనంతరం నిష్క్రమణ వరకు ఏర్పాటైన మార్గాలను తనిఖీ చేశారు. భద్రత పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి భక్తుడిని గుడి ప్రవేశ మార్గం నందు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రధాన ద్వారం నుండి దర్శనం అనంతరం నిష్క్రమణ మార్గాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు (డి ఎఫ్ ఎం డి లు) ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి తెలిపారు.భక్తులకు పోలీస్ వారు సూచించే మార్గనిర్దేశాలను అనుసరిస్తూ సురక్షితంగా దైవదర్శనం చేసుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా పాల్గొన్నారు.

# పెరిగిన వంట గ్యాస్ ధరలతో సామాన్యుడిని వంట ఇంట్లో మంటలు

పెరిగిన గ్యాస్ ధరలు

(పల్లె వెలుగు )న్యూస్ రిపోర్టర్ మహేష్ :-

బనగానపల్లె పట్టణం అమరజీవి పొట్టి రాములు సెంటర్లో సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ నాయకులు మాట్లాడుతూ.. నిత్యవసర సరుకు ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ పై ఒక్కసారిగా 60 రూపాయలు పెంచడం సామాన్య మధ్య తరగతి పేద ప్రజలకు కోలుకోలేని పరిస్థితి ఇప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల సతమతమవుతున్న ప్రజల పైన అదనపు భారాన్ని గోరుచుట్టు పై రోకలిపోటుల మారిన పరిస్థితి. గత కొన్ని రోజులుగాగ గ్యాస్దరులు



క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి ఇప్పుడు వెయ్యి రూపాయలు చెల్లిస్తే కానీ గ్యాస్ సిలిండర్ సామాన్యుడి చేతిలోకి రావడం లేదు. ఒకవైపు గ్యాస్ కొరత లేదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నమెంట్ చెపుతున్న అక్రమంగా గ్యాస్ ఏజెన్సీలు ఈరోజు ఒక సిలిండర్ 1500,రూపాయలు,విక్రయిస్తున్నారు ఈ ధరల పెంపు వంట ఇంటికి పరిమితం కాకుండా పరోక్షంగా హోటల్స్ హాస్టల్ పై చిన్న వ్యాపారస్తులపై భారం పడుతుంది ఇతర ఆహార పదార్థాల కూడా పెరుగుదల కూడా కారణమవుతుంది పరోక్షంగా ద్రవ్యల్బన పెరిగి ఆర్థిక మాందాన్ని గురి చేసే విధంగా తయారవుతున్నది, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించి అక్రమంగా దొడ్డి దారిన విక్రయిస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని సిలిండర్లతో నిరసన చేశారు సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు సుబ్బారెడ్డి, మండల సమితి సభ్యులు కుళాయి స్వామి, శివ నాగయ్య,అవుకు సి.పి.ఐ కార్యదర్శి నాగంజనేయులు, స్వరూప, యల్లేశ్వరి,హోటల్ రాముడు, సుబ్బయ్య, మహిళా సమైక్య కార్యకర్తలు పద్మ,చంద్రమ్మ, మహిళలు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలు పెంపుపై సిపిఐ ధర్నా



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ సర్కిల్ వద్ద శనివారం వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి.లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, జిల్లా నాయకుడు మురళీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్యాస్ ధరల పెంపుతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. మార్కెట్‌లో గ్యాస్ కృత్రిమ కొరతను నివారించి ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నాయని, దీనిపై అధికార యంత్రాంగం నిఘా ఉంచాలని కోరారు. ధరలు తగ్గించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, ఎఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రవీంద్ర భారతి పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ వార్షికోత్సవ సంబరాలు







గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

నంద్యాల జిల్లా గడివేముల మండలంలో గల శ్రీ రవీంద్ర భారతి పాఠశాల యందు 3 వ వార్షికోత్సవం ఘనంగా ముగిశాయి. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, శ్రేయోభిలాషులు కలిసి మొత్తం 650 మంది పాల్గొన్న ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగుదనం ఉట్టిపడేలా ఆహ్లాదకర వాతావరణంలో నభూతో నభవిష్యతి అన్న రీతిలో జరిగిన ఈ సంబరాలు ఆకట్టుకున్నాయి. ఈ వార్షికోత్సవ సంబరాల్లో భాగంగా పాటలు, పద్యాలు, స్కిట్లు, వక్తల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. సభా రంగురంగుల బ్యానర్లు, పూలు, ఇతర కళాకృతులతో అందంగా అలంకరించడంతో పండుగ వాతావరణం ఉట్టిపడింది. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులు మంచాలకట్ట మురళీధర్ రెడ్డి గడివేముల సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి, గడివేముల ఎస్ ఐ సి సి నాగార్జున రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సుబ్బరామిరెడ్డి విరికి నిర్వాహకులు అందరూ అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పిల్లలను అభం శుభం తెలియని చిన్న పిల్లలు వారికి మొట్టమొదట చిన్నతనం నుండి మంచి విద్యను అభ్యసించి వారికి మంచి నడవడికలతో మంచి నేర్పు విధానాన్ని బోధించాలి, తల్లిదండ్రులు కూడా పిల్లవాడు ఇంటికి వచ్చిన తర్వాత ఏ విధంగా చదువుతున్నాడు ప్రతి విద్యార్థి పైన తల్లిదండ్రులు ఒక ప్రత్యేక నిఘా ఉంచాలి చిన్నతనంలో దురాలవాట్లకు బానిసైతే వారిని తీర్చిదిద్దడం చాలా కష్టం. ఉపాధ్యాయులు కచ్చితంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతులు చెబితే వారు మరింత అభివృద్ధి బాటలో నడిచి సమాజానికి ఒక మంచి గుర్తింపు పేరు తెచ్చే విధంగా ఉండాలని ఉపాధ్యాయ బృందానికి ఆయన సూచించారు చక్కటి వాతావరణంలో పిల్లలకు మంచి చదువు నేర్పి వారికి మంచి అర్థమయ్యేలా బోధించి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా చేయాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతల వంశీకృష్ణ మాట్లాడుతూ ఇతర పాఠశాలకు దిటుగా విద్యార్థులకు విద్యా బోధన చేపట్టి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నట్లు తెలిపారు,విద్యార్థులు విద్యాతో పాటు సాంస్కృతిక విభాగం క్రిడలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య మండల విద్యాశాఖ అధికారి సుబ్బారామి రెడ్డి, సొసైటీ సింగిల్ విండో చేర్మెన్ దేశం సత్యనారాయణ రెడ్డి,వంగాల మురళిదర్ రెడ్డి, ఎస్సై నాగార్జున రెడ్డి,ఆళ్లగడ్డ అపుస్మా అధ్యక్షులు అమ్మిర్, సంస్కృతిక నృత్య, సైన్స్ విభాగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు,తల్లిదండ్రులకు ప్రత్యేక విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు,ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వారు సుబ్బారాయుడు, రాఘవేంద్ర, సీతారామ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ మహిళ ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

# విజయవంతంగా కొనసాగుతున్న ఎముకలు, కీళ్ల ఉచిత వైద్య శిబిరం

ఈనెల 20వ తేదీ వరకు శిబిరం కొనసాగుతుంది: డాక్టర్ మహమ్మద్ రఫీ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో, పద్మావతి నగర్ మెయిన్ రోడ్డు లో ఉన్న జి ఎస్ ఆర్ ఆసుపత్రిలో ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స నిపుణులు, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ రంజాన్ మాసం పురస్కరించుకుని గత నెల 18వ తేదీన ప్రారంభమైన ఉచిత ఎముకలు, కీళ్ల ఓ.పి.డి. చికిత్సలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గత 24 రోజులలో 18 వందల మందికి ఉచితంగా ఓ.పి. వైద్య సేవలు డాక్టర్ మహమ్మద్ రఫీ అందించారు. శస్త్ర చికిత్సలు అవసరమైన 40 మంది అర్హత కలిగిన రోగులకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆపరేషన్లు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ వరకు ఈ ఉచిత సేవలు కొనసాగిస్తామని తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవి కృష్ణ,రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ విజయభాస్కర రెడ్డి,ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్,మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ డాక్టర్ మహమ్మద్ రఫీ నెల రోజులు పైగా ఉచిత వైద్య సేవలు అందించడం ప్రశంసనీయం, స్ఫూర్తిదాయకం అన్నారు.

# బొబ్బిలి షాదీఖానాలో హుదా ముస్లిం సంక్షేమ సంస్థ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన







పల్లె వెలుగు బొబ్బిలి.

బొబ్బిలి పట్టణం, స్థానిక షాదీఖానాలో పవిత్ర రంజాన్ పర్వదినం నేపథ్యంలో హుదా ముస్లిం సంక్షేమ సంస్థ వారు ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) హాజరయ్యారు. రంజాన్ పర్వదినం సందర్భంగా కులమతాలకు అతీతంగా హుదా ముస్లిం సంక్షేమ సంస్థ వారు 250 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు ఎమ్మెల్యే బేబీనాయన చేతులమీదుగా పంపిణీ చేశారు. అలాగే, విద్యారంగంలో ప్రతిభ చూపిన విశాఖకి చెందిన డావషాజిల్ నవాజ్ ని మరియు 20 సంవత్సరాలుగా భారత సైన్యంలో సేవలు అందించిన షేక్ పీరు ని ఎమ్మెల్యే బేబీనాయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో హుదా సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ , హుదా సంస్థ కార్యదర్శి ఇంతియాజ్ , మదర్సా ప్రిన్సిపాల్ హాఫీజ్ అబుల్ కలాం , జామియా మసీదు అధ్యక్షులు సయ్యద్ హాజీ పీరా , కోఆప్షన్ సభ్యులు రియాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బి కోడూరులో జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 14 :

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామంలో శనివారం రాత్రి జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకుడు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బొంగు కుమార్ సుబ్బయ్య, సిద్ధా, భాషా, దస్తగిరి, సురేంద్ర,వేణుగోపాలచారి తదితరులు పాల్గొని జనసేన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కేకును తెప్పించి కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, పేద ప్రజల కు సేవ చేసేందుకు పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించడం జరిగిందని, గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని పోయి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పార్టీ నాయకుల అండదండలతో మండలంలో పార్టీని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. కూటమి నాయకుల అండదండలతో జనసేన పార్టీని ముందుకు నడిపిస్తామని మల్లేష్ యాదవ్ వివరించారు. అనంతరం కార్యకర్తలు ఒకరికొకరు కేకులను తినిపించుకున్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్

కేసముద్రం, మార్చి 14

:కేసముద్రం మున్సిపాలిటీ 13వ వార్డుకి చెందిన దూదిమెట్ల నిర్మల-మల్లికార్జున్ ల కుమార్తె రష్మిత నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ వేడుకల్లో కేసముద్రం మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీత-వెంకన్న, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బండి సుజాత, అల్లం పద్మ, కాట్రేవుల సంధ్య, నగరబోయిన సునీత, తండా మహేశ్వరి, శ్రీదేవి, అల్లం గణేష్, తోట



అఖిల్, కాట్రేవుల హరికృష్ణ, కార్తీక్ యాదవ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## జై జనసేన, జై పవన్ కళ్యాణ్" గర్జనతో ఆవిర్భవ దినోత్సవ సంబరాలు






**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

గడివేముల మండలం బిలకల గూడూరు గ్రామంలో 13వ ఆవిర్భావ సంవత్సరం సందర్భంగా జనసైనికులు ,నాయకులు కేక్ కటింగ్ చేసుకొని, మిఠాయి పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ...దేశ, రాష్ట్ర రాజకీయలో మార్పు, సమాజశ్రేయస్సు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎర్పడిన పార్టీ జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు ఉపిరిగా మర్చికొని సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ప్రతి జనసైనికుడికి, వీరమహిళలకు, నాయకులకు అభినందనలు తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ శ్రీ చింత సురేష్ బాబు అన్నగారు ఆధ్వర్యంలో అన్న ప్రోత్సాహంతో ముందుకు పోతున్నాం జనసేన పార్టీ గడివేముల మండలం ఇంచార్జ్ ధరణి చంద్రమోహన్ అన్న సపోర్టుతో పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం బిలకల గూడూరు గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది ఇందులో పాల్గొన్న జనసేన పార్టీ మండల నాయకులు సూర నాగేశ్వరరెడ్డి,మరియు జనసేన పార్టీ బిలకల గూడూరు జనసేన నాయకులు సిరిపిరెడ్డి పుల్లారెడ్డి కాటి పోగు వెంకటేశ్ మంద మద్దిలేటి,మహేంద్ర అందరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు అభిమానులకు తెలియజేయడం జరిగింది.

## రష్యాలో సత్తా చాటిన రుద్రవరం వాసి






**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండల కేంద్రం రుద్రవరం లోని చాకలి పేటకు చెందిన పక్కిరయ్య అంతర్జాతీయ వేదికపై తెలుగు గడ్డ గర్వపడేలా అరుదైన విజయాన్ని సాధించారు. రుద్రవరం వంటి మారుమూల గ్రామం నుండి రష్యా రాజధాని మాస్కో వరకు సాగిన ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం. ప్రస్తుతం మాస్కోలోని సిటీ హైస్కూల్‌లో జంప్ రోప్ ట్రైనర్‌గా విశేష సేవలు అందిస్తున్న ఆయన, తన ప్రతిభకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన "ఉత్తమ జంప్ రోప్ ట్రైనర్ అచీవ్‌మెంట్ అవార్డు"ను అందుకున్నారు. ఈ సందర్భంగా పక్కిరయ్య మాట్లాడుతూ, "మన ఊరి మట్టిలో ఆడుకుంటూ పెరిగిన నాకు, ఈరోజు మాస్కో వంటి అంతర్జాతీయ వేదికపై ఈ గౌరవం దక్కడం కలలా అనిపిస్తోంది క్రమశిక్షణతో కష్టపడితే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని, ఈ పురస్కారాన్ని నా తల్లిదండ్రులకు మరియు నా గ్రామం రుద్రవరం ప్రజలకు అంకితం ఇస్తున్నాను" అని తన సంతోషాన్ని పంచుకున్నారు.

## బీసి ఇందిరా రెడ్డి వికలాంగుడికి పింఛన్ వచ్చే వరకు నెలకు రూ.3,000 సహాయం



**కొలిమిగుండ్ల (విలేకరిపల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్ మహేష్ :-**

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల గ్రామంలో మానవత్వాన్ని చాటే సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వికలాంగుడు తపాలా చౌడయ్య తన పింఛన్ సమస్యను బీసీ ఇందిరా రెడ్డి కి వివరించారు. ఈసందర్భంగా గులి రామచంద్రారెడ్డి ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావడానికి వచ్చిన బీసీ ఇందిరా రెడ్డి చౌడయ్య పరిస్థితిని తెలుసుకొని స్పందించారు. ప్రభుత్వం నుండి పింఛన్ మంజూరు అయ్యే వరకు తన సొంత నిధుల నుండి ప్రతి నెల రూ.3,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు ఆమె మానవత్వాన్ని,అభినందించారు. కష్టాల్లో ఉన్న వికలాంగుడికి వెంటనే సహాయం ప్రకటించడం అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల ప్రచార వేత్త శివరామిరెడ్డి, ప్రసాదు, వెంకటేష్, నాగేష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది.

# అభివృద్ధి పథంలో డోన్: టీటీడీ కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల







**పల్లె వెలుగు -డోన్**

డోన్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన ప్రథమ లక్ష్యమని శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉడుములపాడులో టీటీడీ కళ్యాణ మండపం ప్రారంభం మండల పరిధిలోని ఉడుములపాడు గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే కోట్ల ఘనంగా ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ రిబ్బన్ కత్తిరించి ఈ భవనాన్ని భక్తులకు, ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు శుభకార్యాల కోసం పట్టణాలకు వెళ్లే ఇబ్బంది లేకుండా, తక్కువ ఖర్చుతో అత్యాధునిక వసతులు కల్పించడమే ఈ మండపం ఉద్దేశం. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం డోన్ మండలం ఓబులాపురం గ్రామంలో శ్రీ జేరికొండ రంగస్వామి జాతరను పురస్కరించుకొని నిర్వహించిన ఎద్దుల బండల లాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన ఇటువంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డోన్ పట్టణంలోని శ్రీరామ టాకీస్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కూడా కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, ఫణి రాజ్, భాస్కర్ నాయుడు, ఓబులాపురం శేసిరెడ్డి, ఆలా మోహన్, నేరేడుచర్ల వెంకటేష్, లక్ష్మీనారాయణ,ఖాజాపీర్, కొంగనపల్లి మధు,శేష్ ఫణి గౌడ్,రమణ గౌడ్, ఆర్ ఈ నాగరాజు,పరమేశ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలు తనిఖీ







**-ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**

**మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు గురుకుల పాఠశాల హాస్టల్ ఆకస్మిక తనిఖీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి14, పల్లె వెలుగు**

ఆళ్లగడ్డ పట్టణంలో సోమవారం నుండి జరుగబోయే పదవ తరగతి పరీక్షల కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తనిఖీ చేశారు. పలు పాఠశాలలోని పరీక్ష హాల్ లలో ఫ్యాన్లు లైటింగ్ సదుపాయాలు సరిగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ పరిసర ప్రాంతాల్లో 10వ తరగతి పరీక్ష కేంద్రల్లో విద్యార్థిని, విద్యార్థులకు ఏమైనా ఇబ్బంది కలగకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసేలాగా, అలాగే ఎండల తీవ్రత అధికంగా ఉండటం వలన ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీటిని ఏర్పాటు చేసేలాగా సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు గురుకుల పాఠశాల హాస్టల్ లను తనిఖీ చేయడం జరిగిందని, ఫుడ్ విషయంలో కంప్లైంట్ లు రావడం జరిగిందని వీటన్నింటినీ



కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# రోడ్డు నిబంధనలు పాటించకుంటే ముప్పు తప్పదు: ఆటో డ్రైవర్లకు పోలీసుల హెచ్చరిక





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రోడ్డుపై మీ నిర్లక్ష్యం.. మరో ప్రాణానికి శాపం కాకూడదని, ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ పిలుపునిచ్చారు. ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం స్థానిక ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిర్వహణ మరియు రోడ్డు భద్రతపై ఎస్డీపీఓ బాబు ప్రసాద్, ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కళ్లు తెరిపించేలా 'ట్రాఫిక్' వీడియోలు ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన భీతిగొల్పే వీడియోలను ప్రదర్శించారు. క్షణకాలం పాటు చూపే నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు ఎలా గాల్లో కలిసిపోతున్నాయో కళ్ళకు కట్టినట్లు వివరించారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు మితిమీరిన వేగంతో వెళ్లడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, నిబంధనలకు విరుద్ధంగా యూ-టర్న్లు తీసుకోవడం వంటి అంశాలపై పోలీసులు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఎస్డీపీఓ బాబు ప్రసాద్ వ్యాఖ్యలు: "రోడ్డుపై క్రమశిక్షణ లేకపోతే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. ఆటో డ్రైవర్లు తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని సురక్షిత ప్రయాణాన్ని అందించాలి. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు వాహనాల సీజ్ వంటి కఠిన చర్యలు తప్పవు." ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ.. నగరం లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఆటోలను నిర్ణీత స్టాండ్‌లలోనే నిలపాలని, ప్రయాణికుల భద్రతే ప్రథమ కర్తవ్యంగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆటో యూనియన్ ప్రతినిధులు, డ్రైవర్లు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# కె.ఎన్. పణిక్కర్: ఒక మేధో మార్గదర్శి

పల్లె వెలుగు

అత్యంత సంక్షుభిత కాలంలో సంప్రదాయ మేధావుల వారసత్వం మనకు పోరాటాన్ని కొనసాగించేందుకు తగిన స్ఫూర్తిని, ధైర్యాన్ని ఇస్తుంది. ఆధునిక సాంస్కృతిక, సామాజిక చరిత్రకారులలో అగ్రగణ్యుడైన పణిక్కర్ 89 సంవత్సరాల వయసులో తిరువనంతపురంలో కన్నుమూశారు. ఆయన సుదీర్ఘమైన గొప్ప జీవితండసవాళ్లు విసిరే కాలంలో ఒక అధ్యాపకుడు, ప్రజాపక్ష మేధావి ఏ విధమైన పాత్ర పోషించగలడో చూపించేందుకు ఒక ఉదాహరణగా నిలుస్తుంది. కె.ఎన్.పణిక్కర్ 1936 ఏప్రిల్ 26న కేరళలోని గురువాయూరులో జన్మించారు. ఆయన పాలక్కాడ్‌లోని విక్టోరియా కాలేజీలో పట్టభద్రులయ్యారు. అనంతరం రాజస్థాన్ విశ్వవిద్యాలయంలో పోస్టు-గ్రాడ్యుయేషన్, పిహెచ్‌డి పూర్తి చేశారు. ఆయన పెరిగిన కాలం వలస పాలనకు వ్యతిరేకంగా రైతుల పోరాటాలు, కమ్యూనిస్టు ఉద్యమం వేగంగా అభివృద్ధి చెందుతున్న కాలం. ఈ ఉద్యమాల భావజాలం, అనుభవాలు ఆయన జీవితాన్ని, రచనలను గణనీయంగా ప్రభావితం చేశాయి. అయితే బహుశా ఏ ఒక్క అంశం కన్నా ముఖ్యంగా బోధన, పరిశోధన, ఉద్యమాల మధ్య ఉన్న గతితార్కిక, పరస్పరపూరక సంబంధాల ప్రాముఖ్యతను ఇవి ఆయనకు తెలిసేలా చేశాయి. జెఎన్‌యు లోని సెంటర్ ఫర్ హిస్టారికల్ స్టడీస్ (సి.హెచ్.ఎస్)లో నేను విద్యార్థిగా ఉన్నప్పుడు అది నాకు ప్రత్యక్షంగా అనుభవంలోకి వచ్చింది. పణిక్కర్ 1973లో అక్కడ అసోసియేట్ ప్రొఫెసర్‌గా చేరారు. 1980ల చివరి దశలో, మేము మోడరన్ హిస్టరీ పోస్ట్-గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో చేరేనాటికి పరిస్థితులు చాలా అల్లకల్లోలంగా, గందరగోళంగా ఉన్నాయి. సోవియట్ సోషలిస్టు రష్యాలో నెలకొన్న సంక్షోభం, అంతిమంగా ఆ వ్యవస్థడపతనం, అలాగే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్-భారతీయ జనతా పార్టీ (ఆర్.ఎస్.ఎస్-బి.జె.పి) దూకుడుగా పుంజుకోవడం వంటి పరిణామాలు సంభవించాయి. ముఖ్యంగా ఎల్.కె.అద్వానీ రథయాత్ర, అయోధ్యలో రామ మందిర నిర్మాణ ఉద్యమం అందుకు ఊపునిచ్చాయి. ఈ పరిస్థితులు పురోగామి, వామపక్ష విద్యార్థి కార్యకర్తలలో అనిశ్చితినీ, నిరాశనూ కలిగించాయి. అటువంటి నేపథ్యంలో పణిక్కర్ బోధించిన "ఆధునిక భారతదేశ మేధో చరిత్ర"(ఇంటలెక్ట్యువల్ హిస్టరీ ఆఫ్ మోడరన్ ఇండియా) తరగతులు రెండు విధాలా మా కళ్లు తెరిపించాయి. మొదటిగా, మార్క్సిజం యూరప్‌లో, పశ్చిమ దేశాలలో పుట్టినప్పటికీ, దాని అభివృద్ధి, విప్లవాత్మక ఆధిక్యత వలస వ్యతిరేక ఉద్యమాల మేధో వారసత్వం నుంచే వచ్చిందనేది ఆయన చెప్పిన మొదటి విషయం. అలాగే కొత్తగా ఎదిగి వస్తున్న చరిత్రకారులకు అమిల్కార్ కాబ్రాల్ రచించిన 'యూనిటీ అండ్ స్ట్రగుల్' వంటి ఆఫ్రికా, దక్షిణ అమెరికా రచనలు పరిచయం చేయడం అదే మొదటిసారి. ఈ విధంగా ఆయన భారతదేశ మేధో చరిత్రను ఇప్పుడు "గ్లోబల్ సౌత్" అని పిలిచే ప్రాంతాల సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలతో అనుసంధానించారు. రెండవది, ఈ తరగతులు



కేవలం అకడమిక్ బోధనగానే కాకుండా, మార్క్సిజం అనేది కేవలం వాస్తవాలకు దూరంగా వుండే బోధన, పరిశోధన ద్వారా మాత్రమే కాకుండా ఆచరణాత్మక అన్వయం ద్వారా..అభివృద్ధి చెందే తీరు మాకు తెలియచెప్పాయి. మూడవది, ఆయన ఎంపిక చేసిన అధ్యయనాంశాల ద్వారా "జ్ఞాన రాజకీయాల" (పాలిటిక్స్ ఆఫ్ నాలెడ్జ్) ప్రాముఖ్యతను చాలా సులభతరంగా విద్యార్థులకు తెలియచెప్పారు. విశ్వవిద్యాలయాలు, చరిత్ర రచన రెండూ కూడా ఒక పోరాట క్షేత్రంగా భావించడం ముఖ్యమని ఆయన నొక్కి వక్కాణించారు. ఈ పోరాటం ఏ సైద్ధాంతిక భూమిక నుండి మనం ఎంపిక చేసుకుంటామో దానిని బట్టే మనం పీడిత ప్రజలతో ఉన్నామా లేక పీడకుల పక్షాన ఉన్నామా అన్నదాన్ని నిర్ణయిస్తుంది. వాస్తవానికి ఈ పాఠాలు కొత్త విద్యార్థులకు పూర్తిగా అర్థం కావడం కష్టమై వుండొచ్చుగానీ మాతో పాటు పణిక్కర్ దగ్గర చదివిన అనేకమంది చేపట్టిన పరిశోధనలు, ఉద్యమాల దిశను ఇవే ప్రభావితం చేశాయి. బోధన, పరిశోధన రాజకీయాలపై పణిక్కర్ దృష్టి కోణం ఆయనను ఒక ప్రజాపక్ష మేధావిగా కూడా తీర్చిదిద్దింది. 1980లలో రామ మందిర నిర్మాణ ఉద్యమ సందర్భంలో ఆర్.ఎస్.ఎస్, బి.జె.పి లు అయోధ్య చరిత్రను వక్రీకరించిన ఒక కరపత్రాన్ని విడుదల చేసి, బాబ్రీ మసీదుకు వ్యతిరేకంగా సామాజిక విద్వేషాలను రెచ్చగొట్టడానికి ప్రయత్నించాయి. సిహెచ్‌ఎస్ విద్యార్థులు "సాంప్రదాయికత విరోధి ఆందోళన"లో పాల్గొని మతతత్వ శక్తులను ప్రతిఘటించారు. తమ విభాగం కూడా ఒక స్పష్టమైన వైఖరి తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ సమయంలో పణిక్కర్, రొమిలా థాపర్, షిరీన్ రత్నాగర్, నీలాద్రి భట్టాచార్య వంటి ఉపాధ్యాయులు విద్యార్థుల ఈ చురుకైన భాగస్వామ్యానికి మద్దతుగా నిలిచారు. పీడకుల పక్షాన ఉన్నామా అన్నదాన్ని నిర్ణయిస్తుంది. వాస్తవానికి ఈ పాఠాలు కొత్త విద్యార్థులకు పూర్తిగా అర్థం కావడం కష్టమై వుండొచ్చుగానీ మాతో పాటు పణిక్కర్ దగ్గర చదివిన అనేకమంది చేపట్టిన పరిశోధనలు, ఉద్యమాల దిశను ఇవే ప్రభావితం చేశాయి. బోధన, పరిశోధన రాజకీయాలపై పణిక్కర్ దృష్టి కోణం ఆయనను ఒక ప్రజాపక్ష మేధావిగా కూడా తీర్చిదిద్దింది. 1980లలో రామ మందిర నిర్మాణ ఉద్యమ సందర్భంలో ఆర్.ఎస్.ఎస్, బి.జె.పి లు అయోధ్య చరిత్రను వక్రీకరించిన ఒక కరపత్రాన్ని విడుదల చేసి, బాబ్రీ మసీదుకు వ్యతిరేకంగా సామాజిక విద్వేషాలను రెచ్చగొట్టడానికి ప్రయత్నించాయి. సిహెచ్‌ఎస్ విద్యార్థులు "సాంప్రదాయికత విరోధి ఆందోళన"లో పాల్గొని

మతతత్వ శక్తులను ప్రతిఘటించారు. తమ విభాగం కూడా ఒక స్పష్టమైన వైఖరి తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ సమయంలో పణిక్కర్, రొమిలా థాపర్, షిరీన్ రత్నాగర్, నీలాద్రి భట్టాచార్య వంటి ఉపాధ్యాయులు విద్యార్థుల ఈ చురుకైన భాగస్వామ్యానికి మద్దతుగా నిలిచారు.చివరలో సిహెచ్‌ఎస్ ఒక కరపత్రం విడుదల చేసింది. ఆర్.ఎస్.ఎస్, బి.జె.పి భావజాల అనుకూల మేధావులు జాతీయ పత్రికలలో దీనికి వ్యతిరేకంగా తీవ్రంగా ప్రతిస్పందించారు. వారు విమర్శించిన తీరునుబట్టే మితవాద శక్తులు ఎంత కలవరపడ్డాయో స్పష్టమైంది. దాని పర్యవసానంగా అనేకమంది మేధావులు ఇలాంటి కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేందుకు స్ఫూర్తి, ప్రేరణలు పొందారు. విద్యాసంస్థల నిర్మాణం, రాజకీయ ఉద్యమాలపై ప్రభావం చూపడంలో ప్రగతిశీల రాజకీయాలు, లౌకికత, ప్రజాస్వామ్య విలువల పట్ల ఉన్న నిబద్ధత ప్రధాన పాత్ర పోషించేలా చూడడంలో పణిక్కర్ కీలక పాత్ర పోషించారు. సఫ్దర్ హష్మీ హత్య అనంతరం, 1990ల ప్రారంభంలో పణిక్కర్ సఫ్దర్ హష్మీ మెమోరియల్ ట్రస్ట్ (సహమత్)తో చురుకుగా కలిసి పనిచేశారు. తరువాత ఆయన 'అన్హద్' అనే సంస్థ వ్యవస్థాపక ట్రస్టీలలో ఒకరిగా ఉన్నారు. పరిశోధన, ఉద్యమాల మధ్య ఉన్న గతితార్కిక సంబంధాన్ని అర్థం చేసుకున్న ఆయన, నాడు పెరుగుతున్న ఫాసిస్టు ధోరణులు, మితవాద రాజకీయాలపై తన విమర్శలకు మరింత పదునుపెట్టారు. ప్రత్యేకంగా ఆయన రాసిన 'బిఫోర్ ది నైట్ ఫాల్స్: ఫోర్‌బోడింగ్స్ ఆఫ్ ఫాసిజమ్ ఇన్ ఇండియా', 'యాన్ ఎజెండా ఫర్ కల్చరల్ యాక్షన్' పుస్తకాలు వామపక్ష లౌకిక ఉద్యమాల బలహీనతలను నిజాయితీగా విశ్లేషిస్తూ, ఆర్.ఎస్.ఎస్, బి.జె.పి లను ఎదుర్కొనే సానుకూల కార్యాచరణ పథకాన్ని సూచిస్తాయి. బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత, అలాగే కేంద్రంలో బి.జె.పి ఆధ్వర్యంలో ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత ఆయన అనేక రచనలు చేశారు. అధ్యాపకులు, పండితులు, మేధావులు దేశంలోని బహుళత్వ సంస్కృతిని కాపాడేందుకు జరిగే ఉద్యమాలలో ధైర్యంగా పాల్గొనాలి. గొంతు విప్పాలి- అని ఆ రచనలు ప్రబోధిస్తాయి. పణిక్కర్ ఒక ప్రసిద్ధ చరిత్రకారుడిగా, విద్యావేత్తగా చేసిన శాస్త్రీయ కృషి చాలా విస్తృతమైనది. ఈ చిన్న వ్యాసంలో వాటిని వివరించడం సాధ్యం కాదు. అయితే సాహసవంతమైన, నిర్భీతితో కూడిన పణిక్కర్ వంటి మేధావులు, వారి సమకాలీనులు రుజువు చేసిన ముఖ్యమైన విషయం ఏమిటంటేడసామ్రాజ్యవాద వ్యతిరేక పరిశోధన, మేధో కార్యాచరణ రెండూ పరస్పరం అభివృద్ధి చెందుతాయి అని. ఇవాళ మనం ఉన్న సంక్షుభిత కాలంలో పణిక్కర్ వంటి సంప్రదాయ మేధావుల వారసత్వం మనకు భవిష్యత్తుపై ఆశను, పోరాటాన్ని కొనసాగించేందుకు తగిన స్ఫూర్తిని ఇస్తుంది. పణిక్కర్‌జీడ! మీ మేధో మార్గదర్శకత్వం, మీ సాహసోపేత వైఖరికి భౌతికంగా ఇవాళ మేం దూరమయ్యాం. కానీ మీ ఆశయాలను, వారసత్వాన్ని ముందుకు తీసుకుపోతాం.

# ములుగు జిల్లా 'నిర్భయ నిధి' పథకంలో ఎంపిక

మహిళల, బాలికల భద్రతకు కొత్త దిశలి

ములుగు జిల్లా బ్యూరో మార్చి 14

కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల కోసం చేపట్టిన "సమ్మిళిత నగరాలు" (ఇంక్లూసివే సిటీస్ ఫర్ ఉమెన్స్ అండ్ గర్ల్స్ ) కార్యక్రమంలో తెలంగాణలోని ములుగు జిల్లా ఎంపిక చేయబడింది. ఈ నిర్ణయం పట్ల తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. శనివారం, ఢిల్లీలోని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవిని సమావేశించి, ములుగు జిల్లాను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యాంశాలు: ఈ పథకం ద్వారా ములుగు జిల్లాలో మహిళలు, బాలికల భద్రత, గౌరవం, రాకపోకల సౌకర్యం మెరుగుపరచడానికి జెండర్-రెస్పాన్సివ్ మౌలిక సదుపాయాలు, నిఘా వ్యవస్థలు, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్ట్ విజయవంతం కావాలంటే, అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (ఖూ=) రూపొందించడంలో జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేస్తూ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి సీతక్క చెప్పారు. మహిళా సాధికారత, భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న చొరవకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల రక్షణను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కేంద్రం అమలు చేస్తున్న 'పాలనా' (పల్నాస్కీం మిషన్ శక్తి) పథకం కింద పనిచేస్తున్న



క్రెచ్ వర్కర్లు, హెల్పర్ల వేతనాలను పెంచాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం క్రెచ్ వర్కర్లకు నెలకు రూ. 5,500, హెల్పర్లకు రూ. 3,000 మాత్రమే ఇవ్వబడుతుండటాన్ని, ఇది వారి బాధ్యతలకు తగినంత కాదని కేంద్రానికి తెలిపారు. ఒక్క క్రెచ్‌లో సుమారు 25 మంది పిల్లల సంరక్షణ బాధ్యతను నిర్వహించడం చాలా కష్టం కాబట్టి, వేతనాలను ప్రస్తుత జీవన ప్రమాణాలకు అనుగుణంగా పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా సాధికారత, శిశు సంక్షేమం కోసం పనిచేస్తున్న సిబ్బంది ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వ దృష్టి అవసరమని, కేంద్రం సానుకూలంగా స్పందించాలని మంత్రి సీతక్క అభ్యర్థించారు.

# నేడు ఉచిత కళ్లద్దాల పంపిణీ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం లబ్ధిదారులకు ఉచిత కళ్లద్దాల పంపిణీ చేయనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8న కల్లూరు ఆదిత్య పాఠశాలలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి వీటిని అందజేయనున్నారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 8 గంటలకు ఆదిత్య విద్యా నిలయంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కె.జి. గంగాధర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ వాసుదేవయ్య చేతుల మీదుగా జరుగుతుంది. పలు సేవా సంస్థలు, దాతల సహకారంతో ఈ శిబిరం నిర్వహించినట్లు సత్యనారాయణ పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పక్షపాత వైఖరితో అవిశ్వాసం



పల్లె వెలుగు

పక్షపాత వైఖరితో విపక్షానికి తగిన ప్రాధాన్యం ఇవ్వటం లేదని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై బుధవారం నాడు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో వీగిపోయింది. అధికార, ప్రతిపక్ష పార్టీల సంఖ్యాబలాన్ని బట్టి ఈ తీర్మానం నెగ్గదని ప్రతిపక్షాలకు కూడా ముందే తెలుసు. కానీ, పక్షపాతరహితంగా, ప్రజాస్వామికంగా, రాజ్యాంగ విలువలకు అనుగుణంగా మెలగాల్సిన సభాపతిడ అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రతిపక్షాల చేతిలోని విలువైన రాజ్యాంగబద్ధ అస్త్రం అవిశ్వాస తీర్మానం. దీనిని ఉపయోగించటం ద్వారా గౌరవనీయమైన స్థానం మీద ఎందుకు నమ్మకం పోయిందో వివరంగా చర్చించే అవకాశం లభిస్తుంది. జరిగిన చర్చంతా రికార్డుల్లోకెక్కుతుంది. నిన్నటి అవిశ్వాస తీర్మానం ద్వారా ప్రతిపక్షాలు సాధించిన నైతిక విజయం ఇదే! అధికార పక్షపు అండతో గండం గట్టెక్కినా ప్రతిపక్షాల నమ్మకం కోల్పోయిన సభాపతిగా ఓం బిర్లా చరిత్రలో నిలిచిపోతారు. కాగా, అవిశ్వాసం సందర్భంగా వైసిపి అధికార పక్షానికి అంటకాగిన తీరు దాని అవకాశవాదాన్ని ఎత్తిచూపింది. చట్టసభల్లో అన్ని పక్షాలను సమన్వయపరుస్తూ, ప్రజాస్వామికంగా చర్చలకు అవకాశం ఇస్తూ రాజ్యాంగ విలువలను కాపాడడంలో సభాపతిది కీలకమైన పాత్ర! సభ్యులు గాడి తప్పితే నియంత్రించటం, విశాల ప్రజానీకానికి, దేశ అభ్యున్నతికి దోహదపడేలా చర్చలను ప్రోత్సహించటం, పాలక, ప్రతిపక్షాలతో అవసరమైన సంప్రదింపులు జరపటం సభాపతి విధుల్లో ఒక భాగం. ప్రతిపక్ష సభ్యులు అవసరమైన ప్రశ్నలతో బలంగా చర్చించినప్పుడు; అందుకు అనుగుణంగా అధికార పక్షం సమాధానాలు ఇవ్వగలిగినప్పుడు చట్టసభల పరమార్థం నెరవేరుతుంది. కానీ, ఇలాంటి విలువలకు, విచక్షణకు నీళ్లొదిలిన వైనం నేడు పార్లమెంటులో కనిపిస్తోంది. ప్రతిపక్ష రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నట్టుగానే ఉభయ సభల్లోనూ సభాపతుల స్థానాలను మోడీ ప్రభుత్వం మలినపరుస్తోంది. తన రాజకీయ వ్యూహాలను, ప్రయోజనాలను గౌరవ స్థానాల ద్వారా నెరవేర్చుకునే దుర్బుద్ధిని ప్రదర్శిస్తోంది. ప్రతిపక్షం నుంచి డిప్యూటీ స్పీకర్‌ని నియమించే సభాసంప్రదాయాన్ని నిస్సిగ్గుగా కాలరాసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభ్యులందరి రక్షకుడిగా కాక అధికార పక్షానికి మాత్రమే దన్ను కాచే పక్షపాతిగా చాలా సందర్భాల్లో బాహాటంగానే వ్యక్తమైంది. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడ్డానికి తగినంత సమయం ఇవ్వకపోవటం, మధ్యలోనే మైకులు కట్ చేయడం, చర్చకు పట్టుబట్టే సభ్యులపై సస్పెన్షన్ల వేటు వేయడం ఒక రివాజుగా మారిపోయింది. 2023 డిసెంబర్‌లో పార్లమెంటు భద్రతపై చర్చ కోరిన 100 మందికి పైగా సభ్యులను ఒక్క వేటున సస్పెండ్ చేసిన ఘనత ఓం బిర్లాది. ప్రతిపక్షం మొత్తాన్ని బయటికి పంపించి అతికీలకమైన క్రిమినల్ చట్టాల్లో మార్పులు తదితర బిల్లులను ఆమోదింపచేసుకోవటం చాలా విమర్శలకు తావిచ్చింది. డోక్లాం సంఘటన సందర్భంలో ప్రధాని తీరు గురించి భారత సైనిక రిటైర్డు ఉన్నతాధికారి తన పుస్తకంలో పేర్కొన్న అంశంపై ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మాట్లాడినప్పుడు కూడా స్పీకర్ పాలకపక్ష ఎత్తుగడనే అమలు చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పాల్సిన ప్రధాని మోడీ సభకు గైర్హాజరు అయితే- తానే ఆయన్ని రావొద్దని చెప్పానని వకల్తా పుచ్చుకున్నారు. కారణమేమిటంటే- ప్రతిపక్ష మహిళా సభ్యులు మోడీపై దాడి చేస్తారని తనకు సమాచారం అందిందని విచిత్ర సమర్థన వినిపించారు. రాని సభ్యులను, మంత్రులను రప్పించి సభను సజావుగా నడపాల్సిన బాధ్యత తనదేనన్న సంగతిని విస్మరించి, అపహాస్యం పాలయ్యారు. ప్రతిపక్ష పార్టీలు ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై మాట్లాడినా, అమెరికాలో అంబానీ కేసుల గురించి ప్రస్తావించినా నోరు నొక్కటం, అధికార పక్షం ఎదురుదాడికి మాత్రం అవకాశం ఇవ్వడం వంటివి స్పీకర్ పక్షపాత ధోరణికి ఉదాహరణలని ప్రతిపక్షాలు ఎత్తిచూపాయి. అవిశ్వాసంపై చర్చ సందర్భంగా కూడా హోంమంత్రి అమిత్ షా తదితరులు కువిమర్శలతో ఎదురుదాడికి దిగారు తప్ప ఆత్మశోధన ఏమాత్రం చేసుకోలేదు. ఈ ధోరణి రాజ్యాంగ విలువలకు విరుద్ధమైనది. పాలకవర్గ వైఖరిని ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో ఖండించాలి.

## పన్నులు సకాలంలో చెల్లించండి:డీపీఓ





**మహానంది, పల్లె వెలుగు**

సకాలంలో పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారిని కే.లలితా భాయి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో పలు ఇళ్లు, దుకాణాలకు వెళ్లి యజమానులతో మాట్లాడారు. బకాయిల చెల్లింపులో జాప్యం జరిగితే పంచాయతీ అభివృద్ధి ఎలా కుంటుపడుతుందో వివరించారు. పంచాయతీ సిబ్బందికి సహకరించి పన్నులు సకాలంలో చెల్లించాలని వారికి సూచించారు.గడువులోగా పన్నులు వసూళ్లు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత, సిబ్బంది పాల్గొన్నారు.?

## ఉగాది బ్రహ్మోత్సవాలకు బందోబస్తు నిమిత్తం వచ్చిన అధికారులకు మరియు సిబ్బందికి మార్గనిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ

**గుడి లోపలికి ప్రవేశించే ప్రతి మార్గంలో డి ఎఫ్ ఎం డి లను ఏర్పాటు చేయాలి. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి లోపలికి అనుమతించండి. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్**





**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు ఉగాది బ్రహ్మోత్సవాలు జరగనున్న సందర్భంగా బందోబస్తు నిమిత్తం వివిధ జిల్లాల సుమారు 300 మంది సాయుధ బలగాలను అనగా ఏ ఎస్ పి ,ఎం ఆర్, స్పెషల్ పార్టీ లను శ్రీశైలం పోలీస్ స్టేషన్ నందు సమావేశ పరిచి బందోబస్తులో నిర్వహించవలసిన విధుల గురించి నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ముందుగా సిబ్బందితో మాట్లాడుతూ మీకు ఏర్పాట్లు చేసిన వసతిలో గాని భోజన సదుపాయాలలో కానీ మరే ఇతర కారణాలలోనైన అసౌకర్యం కలిగిన వాట్సాప్ గ్రూప్ లో నేరుగా తెలియజేయవచ్చు అని తెలిపారు. బందోబస్తుకు వచ్చిన సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించాలి. గుడి లోపలికి ప్రవేశించు మార్గాలలో తప్పనిసరిగా డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ (డి ఎఫ్ ఎం డి )ను ఉపయోగించాలని అన్నారు. సాధారణ భక్తులనుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరిని తనిఖీ (ఫ్రీస్కింగ్) చేసి లోపలికి అనుమతించాలి. శ్రీశైలం పరిసర ప్రాంతాలలో రోడ్డు ఓపెనింగ్ పార్టీ (ఆర్ ఓ పి) లు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలి. స్పెషల్ పార్టీ బృందాలు శ్రీశైలం పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలి. మీకు రిలీవ్ వచ్చేవరకు అప్పగించిన డ్యూటీ ప్రదేశాన్ని వదిలి వెళ్లరాదు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలి. ఏదైనా సమస్య ఉంటే ఉన్నతాధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ మార్గనిర్దేశం చేయడం జరిగింది.

## హెల్పర్ల ప్రమోషన్ జివో సవరించాలి

**అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్**



అంగన్‌వాడీ హెల్పర్ల ప్రమోషన్ మార్గదర్శకాల కోసం ఇచ్చిన జివో 5ను సవరించాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి బేబీరాణి, కె సుబ్బరావమ్మ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 13వ తేదిన విడుదల చేసిన జివో 5లో హెల్పర్ల ప్రమోషన్లకు రూపొందించిన మార్గదర్శకాలు అత్యధిక భాగం నష్టం కలిగించే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్పర్లకు ఇప్పుడున్న అర్హతలను మరింత తగ్గించే విధంగా ఉన్న ఈ జివోను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న దాని ప్రకారం ఒక వర్కర్ పోస్టు ఖాళీ అయితే అర్హులైన హెల్పర్ దరఖాస్తు చేసుకుంటే తప్పనిసరిగా హెల్పర్లకు ఆ పోస్ట్ ఇస్తున్నారని తెలిపారు. జివో మాత్రం 50శాతం పోస్టులకు మాత్రమే హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని నిబంధన విధించారని తెలిపారు. అంటే మిగిలిన 50శాతం పోస్టులకు ఇప్పుడున్న అవకాశం కోల్పోతున్నారని, 50శాతం ప్రమోషన్లు ఇవ్వాలనేది రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటివరకు ప్రమోషన్లకు దరఖాస్తు చేసుకున్న హెల్పర్ పదో తరగతి సర్టిఫికెట్‌ను ధ్రువీకరించి ప్రమోషన్ ఇస్తున్నారని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా విద్యాశాఖ అధికారులు ధ్రువీకరించాలని నిబంధన విధించారని, దీనిని మార్పు చేసి పాత పద్ధతి కొనసాగించాలని కోరారు. ప్రస్తుతం ఏడాది, రెండేళ్ల సర్వీస్ ఉన్నవారు కూడా ప్రమోషన్లు పొందుతుంటే కొత్తగా ఐదేళ్లు తీసుకొచ్చారని తెలిపారు. గ్రామం/మున్సిపాల్టీ యూనిట్‌గా తీసుకొని సీనియర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రభుత్వం జారీ చేసిన రిజర్వేషన్ ఉత్తర్వులను ప్రమోషన్‌లో అమలు చేయకూడదనే మార్పులతో జివో 5ను సవరించాలని కోరారు.

# సావర్కర్ అల్లిన భారత భావనకే ఇ.సి ఎసరు

**పల్లె వెలుగు**

భారతదేశమనే భావన సావర్కర్ అల్లిన హిందూత్వ భావజాలం లోంచి రూపొందలేదు. బ్రిటిష్ వలస పాలనను తరిమికొట్టేందుకు సాగిన జాతీయ స్వాతంత్ర్య పోరాటంలో చిందిన నెత్తురు, చమట నుంచి అది రూపుదిద్దుకుంది. 1950 జనవరి 26న స్వీకరించబడిన రాజ్యాంగం పునాది స్తంభాలకు దోహదం చేసిన ఒక కొత్త తరహా సిద్ధాంత పత్రాన్ని ఆ భావన తీసుకొచ్చింది. ఆ ప్రాథమిక సూత్రాలేమిటి? ఆర్థిక, రాజకీయ, సార్వభౌమత్వం అన్నవి వలస పాలన తొలగింపు దిశగా ప్రయాణం, స్వాతంత్ర్య పోరాట కొనసాగింపులే కావడం తర్కబద్ధమైన విషయం. భారతీయ భావన లౌకిక మార్గం చేపట్టవలసి వచ్చింది. ప్రజల స్వేచ్ఛను గుర్తించడం, తమ విశ్వాసాలను అనుసరించేందుకు వారికిగల సమాన హక్కును గౌరవించడం, ఎలాంటి బుజ్జగింపులకూ లేక ప్రలోభాలకు లోబడకపోవడం సహజంగానే అవసరమైంది. అది తప్పక ప్రజాస్వామికంగా వుండవలసిందే. ఎందుకంటే బలహీనులకూ అధికారంగల వారికి మధ్య గొప్ప వ్యత్యాసాన్ని, అవకాశాలు, సంపదలలో వున్న అగాధాన్ని భర్తీ చేయడం సాధ్యపడదు. అనేక జాతుల, సంస్కృతుల, భాషల, ఆహార, వేషధారణల వైవిధ్యభరితమైన బహుళత్వాన్ని కాపాడేందుకు అది సమాఖ్యతత్వం తీసుకోవలసి వచ్చింది. లేకపోతే హిందూత్వ అనుయాయులు చెబుతున్నట్టు ఏకధృవ ఏకపక్ష మూస పద్ధతిలో ఒకే వరలో ఇమడ్చడం సాధ్యపడేది కాదు. ప్రాణాధార సూత్రం భారతదేశమనే ఏ భావననైతే రాజ్యాంగం స్థాపించిందో అది నయా ఫాసిస్టు నమూనా పుస్తకంగా వుండజాలదన్నది స్పష్టమే. భారతదేశమనే భావన భిన్నత్వంతో కూడిన ప్రజలకు ఒకే ఉమ్మడి సమాన పౌరసత్వం వర్తింపచేసింది. అలాంటి భావన సార్వత్రిక వయోజన ఓటింగు అనే సూత్రం ప్రాతిపదికగా వుండాల్సిందే. అందరికీ ఒకే విధమైన భాగస్వామ్యమన్న సూత్రం అప్పుడే అమలవుతుంది. జాతీయ భాష, జాతీయ మతం అన్నది రాజ్యాంగం ఉద్దేశించిన వాటిలో లేదు. పశ్చిమ దేశాల ప్రజాస్వామ్యంలోని దృక్పథం వలెగాక ఈ దేశంలో సార్వత్రిక ఓటుహక్కును ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని అమలు చేయవలసి వచ్చింది. అలాంటి విధానం లేకపోయినట్టయితే ఒక సమిష్టి ఉమ్మడి మనుగడతో భారత దేశ సమైక్యతకు ముప్పు వాటిల్లేది. ఈ ఆలోచన అమలుకు కేంద్రకం బలమైన రాజ్యాంగ సాధికారత కలిగిన భారత ఎన్నికల సంఘం (ఇసిఐ). ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అమలును అది పర్యవేక్షించాలి. అంతేగాక ఎన్నికల సంఘం చట్టబద్ధంగా భారత పౌరులైన ప్రతివారినీ ఓటర్ల జాబితాలో చేర్చడం ఇసిఐ పని అన్నది సుస్పష్టం. అది బాధ్యతే తప్ప ఎంతమాత్రం ఔదార్యం కానే కాదు. అందువల్లనే ఓటర్ల జాబితా తయారీ ఎన్నికల సంఘం పని తప్ప వ్యక్తిగతంగా పౌరుల పని కానే కాదు. భారత దేశమనే భావనను అమలు చేయడం కోసం రాజ్యాంగం ఇసిఐ కి అప్పగించిన బాధ్యత అది. ఈ సూత్రం ప్రాతిపదికగా పనిచేయడం వల్లనే ఇసిఐ దేశంలోనేగాక ప్రపంచమంతటా గుర్తింపు పొందింది. ట్రంప్ ఐసిఇ-మన ఇసిఐ దురదృష్టవశాత్తూ సరిగ్గా ఇక్కడే భారతదేశమనే భావనకు ప్రస్తుతం ముప్పు ఎదురవుతున్నది. ఈ ప్రమాదానికి మూలం ఏమిటనే చర్చ పెద్దగా అవసరం లేదు. ఇప్పుడు ప్రపంచ వ్యాపితంగా వచ్చి మితవాద భావజాలం ప్రబలిన నేపథ్యంలో పౌరుల మత గుర్తింపులను బట్టి తేడాలు చూపించే హిందూత్వ సిద్ధాంతమే ఇందుకు కారణమవుతున్నది. ప్రపంచీకరణ, ఆయా దేశాల నిర్దిష్టమైన నయా ఉదారవాద నమూనాలు దీన్ని ఇంకా పెంచుతున్నాయి. ఈ కొత్త విధాన పత్రంలో పరాయివారిని చేయడం ఒక ప్రధాన భాగం. డోనాల్డ్ ట్రంప్ ఐసిఇ (ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్) ఏజంట్ల లాగే ఇండియా వరకూ చూస్తే ఆరెస్సెస్ భయం, అభద్రత జొప్పించేందుకు ప్రయత్నిస్తున్నది. వాస్తవంగా చెప్పాలంటే భారతదేశ సంక్షేమానికి స్వయం ప్రకటిత పరిరక్షకుడుగా అమిత్ షా దేశ అంతర్గత భద్రతకు బాధ్యత చేపట్టారు. కానీ జాతి మూలాలను తినేస్తున్న "చెద పురుగుల" లాంటి ఆ చొరబాటుదార్లను గుర్తించేందుకు ఆయన చిటికెన వేలైనా కదల్చలేదు. కనుక కనీస సాక్ష్యాధారాల వంటివేమీ కూడా లేకుండానే చొరబాటుదారులు అన్న మాటను ఆయుధంగా చేయడం ఇసిఐ నమూనా పుస్తకంలోకి ప్రవేశించింది. గాలించు, తొలగించు, తరలించు అనే పొలికేక ఇసిఐ ప్రత్యేక సమగ్ర పరిశీలన (ఎస్.ఐ.ఆర్-సర్)కు అలిఖిత రాగంగా తయారైంది. చెద పురుగులుగా చిత్రించబడిన పౌరుల ఓటు హక్కు తొలగించడమే దాని లక్ష్యంగా మారింది. బీహార్ టు బెంగాల్ ఏమైనా బీహార్‌లో మొదలై పన్నెండు రాష్ట్రాలలో కొనసాగుతున్న అలాంటి కసరత్తు తుది ఫలితాలు చూస్తే మాత్రం అలాంటి చొరబాటుదారుల ఆచూకీ చూపించే బలమైన సాక్ష్యాలు లేశమెత్తు కూడా బయిటపెట్టింది లేదు. ఇలాంటి తప్పుడు వైఖరి వల్ల నిజంగా జరిగిందేమంటే పేదలు, బలహీనులను దెబ్బ తీయడమే. అందువల్ల ఇప్పుడు 'సర్' నిర్వహణ కోసం కాల వ్యవధిని కుదించడం పూర్తిగా పొరబాటని సుస్పష్టమవుతుంది. ప్రత్యేకించి పశ్చిమ బెంగాల్‌లో దీనివల్ల కలిగిన నష్టమేమిటో అందరికీ కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నది. సరిహద్దు రాష్ట్రమైన బెంగాల్‌లో చెప్పుకోదగినంత ముస్లిం జనాభా వుంటుంది. కొన్ని తరాలుగా వారు అక్కడ నివసిస్తున్నారు. ఇప్పుడు వారి ఓట్లనే రద్దు చేయడం జరుగుతున్నది. 'సర్' ప్రక్రియ ప్రారంభించక ముందు అక్కడ మొత్తం ఓటర్ల సంఖ్య 7.66 కోట్లుగా వుండేది. ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించాక ఈ సంఖ్య 7.08కి పడిపోయింది. 2002-03 జాబితాలలో మిగిలిన వారు తమను తాము అనుసంధానించుకోలేక పోయారనే అంచనా దీనికి కారణమైంది. అనుసంధానం లేనివారంతా ఆధార పత్రాలు లేనివారో పౌరసత్వం లేనివారో అయితీరాలని లేదు. ఏమైనా 'సర్' కసరత్తు ఖచ్చితంగా భావించింది అదే. దాంతో వారి ఓటు హక్కు రద్దయిపోయింది. ముస్లిం జనాభా వుంటుంది. కొన్ని తరాలుగా వారు అక్కడ నివసిస్తున్నారు. ఇప్పుడు వారి ఓట్లనే రద్దు చేయడం జరుగుతున్నది. 'సర్' ప్రక్రియ ప్రారంభించక ముందు అక్కడ మొత్తం ఓటర్ల సంఖ్య 7.66 కోట్లుగా వుండేది. ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించాక ఈ సంఖ్య 7.08కి పడిపోయింది. 2002-03 జాబితాలలో మిగిలిన వారు తమను తాము అనుసంధానించుకోలేక పోయారనే అంచనా దీనికి కారణమైంది. అనుసంధానం లేనివారంతా ఆధార పత్రాలు లేనివారో పౌరసత్వం లేనివారో అయితీరాలని లేదు. ఏమైనా 'సర్' కసరత్తు ఖచ్చితంగా భావించింది అదే. దాంతో వారి ఓటు హక్కు రద్దయిపోయింది.అయితే ఇది కూడా



సరిపోలేదు. గత రెండు దశాబ్దాలుగా హిందూత్వ శిబిరం చెబుతూ వస్తున్నదానికి ఇది భిన్నంగా తయారైంది, తమ కథనాలను ఆ శిబిరం నిరూపించలేక పోయింది. ఏ తరగతుల వారినైతే ఇంతకాలం భూతాలుగా చిత్రిస్తూ వచ్చారో వారి దగ్గర తగు ఆధార పత్రాలున్నాయని తేలింది. అందువల్ల ఓటర్ జాబితా ముసాయిదా పెద్ద అడ్డంకిగా మారింది. తీవ్రమైన ఒత్తిడి మధ్య ఇసిఐ అమిత్ షా కు సహాయక సాధనంగా మారింది. ఆయన చెప్పేది ఎన్నికల చట్టాలలో గానీ, నిబంధనల్లో గానీ లేనిది. "తర్కబద్ధమైన తేడాలు" అనే కొత్త దృక్పథం సృష్టించింది. పేర్లు పలకడంలో తేడాలు, తల్లిదండ్రులకూ సంతానానికి మధ్య వయసులో తేడాలు వగైరా వగైరా తప్ప ఇందులో మరేమీ లేదు. పౌరసత్వం అనే భావనను వక్ర మార్గంలో జొప్పించడానికి స్పష్టమైన సాక్ష్యం ఇది. దీని ఫలితంగా ఇంకా నిర్ణయం తీసుకోవాలనే పేరిట 60 లక్షల పేర్లు నిలిపివేయబడ్డాయి. వాటిలో అత్యధిక భాగం కింది వర్గాల వారు, మైనార్టీలు, దళితులు, గిరిజనులు, మహిళలకు సంబంధించినవే. మొట్టమొదట చెప్పినట్టు భౌతికంగా ప్రత్యక్ష పరిశీలన చేస్తామని మాట ఇచ్చిన ఇసిఐ అలాంటి తేడాలు తేల్చడానికి డిజిటల్ పద్ధతులు చేపట్టవలసి వచ్చింది. రాజ్యాంగ సంక్షోభం? ఓటర్ల తుది జాబితా ప్రకటన ఇప్పటికి వాయిదాలోనే వుంది. ఈ తేడాలనబడే వాటిని తేల్చడం కోసం అదనపు అధికారులను నియమించాల్సి వస్తే న్యాయాధికారులను తీసుకోవాలని సుప్రీంకోర్టు కూడా అభిప్రాయపడాల్సి వచ్చింది. అలాంటి చర్య రాజ్యాంగపరంగా చర్చనీయం అవుతుంది. అయినా కూడా ఇసిఐ ఈ తతంగం పూర్తి చేయడానికి మరో నెల అవసరమని ఒక అఫిడవిట్ సమర్పించాల్సి వచ్చింది. ఇది ఒక రాజ్యాంగ సంక్షోభం సృష్టిస్తున్నది. ఓటర్ల తుది జాబితా ప్రచురించబడకపోతే మే6 లోగా ఎన్నికల నోటిఫికేసన్ విడుదల చేసే అవకాశం వుండదు. ఎందుకంటే కొత్త శాసనసభ మే7 లోగా ఏర్పడవలసి వుంది. 60 లక్షల ఓటర్లపై నిర్ణయం పూర్తికాకుండా తుది జాబితా ఖరారు కాజాలదని సిపిఐ(ఎం) గట్టిగా చెబుతున్న మాట సమర్థనీయమైంది. ఇక ఇసిఐ ఒక భావజాలంతో తెచ్చి రుద్దిన ఈ ప్రయత్నంలో సామూహిక వేధింపులు సరేసరి. అందువల్ల భారత రాజ్యాంగం చెప్పిన భారతదేశమనే భావనలో అత్యవసర అంశమైన ఎన్నికల ప్రజాస్వామ్యం బతికి బట్టకడుతుందా లేదా అనేదే ఇక్కడ ప్రశ్న. అమిత్ షా ఉద్దేశాన్ని అమలు చేసేందుకు తాను చేస్తున్న తప్పుడు ప్రయత్నంలో ఇసిఐ రాజ్యాంగ అమరికనే ప్రమాదంలో నెట్టింది. ప్రజాస్వామ్య ప్రేమికులందరూ, ప్రత్యేకించి దేశంలోని వామపక్షాలు సార్వత్రిక ఓటు హక్కు, ఎన్నికల ప్రజాస్వామ్యం అనే ఈ ప్రాథమిక భావనకు గట్టిగా కట్టుబడి వుండాలి. న్యాయమైన ఒక్క ఓటరుకు కూడా తొలగించబడకుండా హామీ సాధించాలి.

# ఇపిఎఫ్‌ఓ ఏకపక్ష దాడి -ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ

**పల్లె వెలుగు**

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్‌ఓ) కేంద్ర ధర్మకర్తల మండలి (సిబిటి) మార్చి 2న ఉద్యోగుల పింఛను పథకం (ఇపిఎస్) 1995 స్థానంలో ఇపిఎస్ (2026)కు ఆమోదం తెలిపిన తీరు తీవ్రమైన ఆందోళన కలిగిస్తోంది. ఇటువంటి ఏకపక్ష చర్య కారణంగా కేంద్ర ప్రభుత్వ పారదర్శకత కూడా ప్రశ్నార్థకం అవుతోంది. కంట్రిబ్యూషన్ చెల్లిస్తున్న సుమారు 5.4 కోట్ల మంది సభ్యులు (ఉద్యోగులు), 82 లక్షల మంది పింఛనుదార్లను ఈ నిర్ణయం తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఇపిఎస్, ఉద్యోగుల భవిష్య నిధి మరియు డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పథకాలు సామాజిక భద్రత కోడ్ (2020)కి సహజ పరిణామంగా రూపొందించబడినప్పటికీ ఇది 2025 నవంబర్ లో ఇతర మూడు కోడ్లతో పాటు అకస్మాత్తుగా నోటిఫై చేయబడింది. ప్రభుత్వం లేదా కార్మిక మంత్రిత్వ శాఖ ఇప్పటి వరకు కొత్త పథకాల గురించి ఎటువంటి సంకేతం, సమాచారం ఇవ్వలేదు. అధికారులు లబ్ధిదారులతో ఏ విధమైన సంప్రదింపులు జరపలేదు. ఏ ఇతర పథకం కంటే ఎక్కువగా ఇపిఎస్ 1995 గత దశాబ్ద కాలంగా భారత సర్వోన్నత న్యాయస్థానంతో సహా వివిధ న్యాయస్థానాలలో విచారణల కారణంగా మీడియాలో ప్రముఖ స్థానం ఆక్రమించింది కూడా! అయినా ప్రభుత్వం ఏకపక్షంగా ఇటువంటి చర్యలకు పాల్పడడం తగదు. గత 12 సంవత్సరాలుగా, అంటే నరేంద్ర మోడీ నాయకత్వాన ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి ఈ పథకంలోని వివిధ అంశాలు ఉద్యోగులకు నష్టం కలిగించే విధంగా మార్చబడ్డాయి. ఉదాహరణకు పెన్షన్ పథకం యొక్క విస్తృతిని ప్రారంభంలో ఉద్దేశించిన విధంగా సార్వత్రిక కవరేజీని అందించడానికి బదులుగా నెలకు రూ. 15,000 వరకు సంపాదించే వారికి పరిమితం చేయడం చాలా ముఖ్యమైన మార్పు. పెన్షన్ పొందే జీతం గణన చివరి 12 నెలల సగటు నుండి 60 నెలలకు మార్చబడింది. దీనివలన చెల్లించవలసిన పెన్షన్ మొత్తం గణనీయంగా తగ్గిపోయింది. 2014 సెప్టెంబర్ 1న అమలులోకి వచ్చిన సవరించిన పథకం నుండి ఒక సంవత్సరంలోపు ఎంపికను ఉపయోగించుకున్న వారికి అధిక పెన్షన్‌పై అనియంత్రిత ఎంపిక పరిమితం చేయబడింది. అయితే, 2022లో సుప్రీంకోర్టు జోక్యంతో 2014 తర్వాత రిటైర్ అయిన




వారికి ప్రత్యేక కేసుగా అధిక పెన్షన్ ఎంపిక అవకాశం కల్పించారు. కానీ 2014కి ముందు రిటైర్ అయిన వారు ఇబ్బందుల్లో పడ్డారు. ఇపిఎఫ్‌ఓ నిర్దేశించిన అవాస్తవిక పరిస్థితుల వల్ల వారిలో చాలామంది అధిక పెన్షన్‌కు అనర్హులయ్యారు. పింఛనుదార్లకు ఈ పన్నెండేళ్ల పాలనలో కలిగిన మరో తీవ్ర నష్టం ఇది. సిబిటి ఆమోదించిన కొత్త పెన్షన్ పథకంలో ఎంపిక చేసుకోవడానికి అవకాశం ఇస్తున్న నిబంధనను తొలగించారు. అది చట్టపరమైన వివరణను ప్రతిబింబించేదిగా లేదని సాకు చెబుతున్నారు. తీసుకొస్తుందని ఇప్పటివరకూ ప్రచారం జరుగుతోంది. కానీ ఆ దిశగా ఏ ప్రకటనా రాలేదు.

# విద్యా వ్యవస్థతో విన్యాసాలా -టీచర్లు, అధ్యాపకులు

పల్లె వెలుగు

బోధనేతర సిబ్బంది వేతనాలు అధికంగా ఉన్నాయని, భవిష్యత్తులో సమీక్షించి హేతుబద్ధీకరించాలని తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఉపాధ్యాయుల నియామకాలు, ఉద్యోగోన్నతులతోపాటు కాంట్రాక్ట్ విధానంలో నియామకాలపైనా ప్రతిపాదనలు చేసింది. ఇవి అమలు చేస్తే విద్యలో నాణ్యత మెరుగుపడుతుందని కమిషన్ పేర్కొన్నది. టీచర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు అధికంగా ఉన్నాయని, భవిష్యత్తులో సమీక్షించి హేతుబద్ధీకరించాలని తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఉపాధ్యాయుల నియామకాలు, ఉద్యోగోన్నతులతోపాటు కాంట్రాక్ట్ విధానంలో నియామకాలపైనా ప్రతిపాదనలు చేసింది. ఇవి అమలు చేస్తే విద్యలో నాణ్యత మెరుగుపడుతుందని కమిషన్ పేర్కొన్నది. అయితే, ఉపాధ్యాయుల జీతాలు తగ్గించడం వల్ల విద్యలో నాణ్యత ఎలా పెరుగుతుందో ఆ కమిషన్‌కే తెలియాలి. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు కేటాయించే నిధులు పెంచకుండా విద్యార్థుల సంక్షేమం ఎలా సాధ్యం? ప్రతిపాదిత తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌లో(టీపీఎస్) ప్రీ స్కూల్ టీచర్లకు నెలకు రూ.16 వేల వేతనం ఇవ్వాలని, స్పెషల్ టీచర్లకు నెలకు రూ.20 వేలు ఇవ్వాలని ప్రభుత్వానికి విద్యా కమిషన్ సూచించింది. ఇదే స్కూళ్లల్లో పనిచేసే హెచ్‌ఆర్ అసిస్టెంట్, ఫైనాన్స్ అండ్ అకౌంట్ అసిస్టెంట్, స్టూడెంట్ రిలేషన్స్ అసిస్టెంట్, ట్రాన్స్‌పోర్ట్ సూపర్వైజర్, ల్యాబ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్, నర్స్, హెడ్‌క్లర్క్‌లకు నెలకు రూ.20వేల వేతనం ఇవ్వాలని కమిషన్ సూచించింది. బోధనేతర సిబ్బందికి నెలకు రూ.20 వేలు, అత్యంత కీలకమైన పునాది వంటి పూర్వప్రాథమిక విద్యను బోధించే టీచర్లకు నెలకు రూ.16 వేల వేతనం ఇవ్వాలని కమిషన్ సూచించడం దేనికి సంకేతం? దీనివల్ల విద్యలో నాణ్యత మెరుగుపరచడానికి, విద్యార్థుల సంక్షేమానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించేందుకు అవకాశం ఏర్పడుతుందని కూడా కమిషన్ పేర్కొన్నది. 2015 వేతన స్కేళ్లలో డీఏ లేకుండా కనీస వేతనం రూ.19 వేలు ఉండగా, కమిషన్ సిఫారసుల్లో ఉపాధ్యాయుల వేతనాలు కనీస వేతనం కన్నా తక్కువ ఉండడం గమనార్హం! ప్రపంచవ్యాప్తంగా మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాల నయా ఉదారవాద ఆర్థిక విధానాల నేపథ్యంలో విద్య వాణిజ్యీకరణ, ప్రైవేటీకరణ పెరుగుతున్నది. ప్రభుత్వాలు విద్యకు కేటాయించే నిధులు తగ్గిపోతున్నాయి. విద్యారంగం పట్ల పాలకుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా అనేక దేశాల్లో ఉపాధ్యాయులు ఉద్యమించాల్సి వస్తున్నది. ఈ పరిస్థితుల్లో యువత ఉపాధ్యాయ వృత్తి స్వీకరించడానికి 'స్టేటస్ ఆఫ్ ద టీచర్స్' పత్రంలో పేర్కొన్నట్టుగా ప్రభుత్వాలు ఉపాధ్యాయుల గౌరవం పెంచేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నది. అంతర్జాతీయ సంస్థలు నిర్దేశించిన మార్గదర్శకాలు, కార్మిక సంస్థల సూచనలు, కొఠారి కమిషన్ సిఫారసులను పరిగణనలోకి తీసుకోకుండా ఉపాధ్యాయుల వేతనాలపై తెలంగాణ విద్యా కమిషన్



చేసిన సూచనలు టీచర్ల గౌరవాన్ని తగ్గించే విధంగా ఉన్నాయి. టీచర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు అధికంగా ఉన్నాయని, భవిష్యత్తులో సమీక్షించి హేతుబద్ధీకరించాలని కమిషన్ సూచించడం విడ్డూరం. ఉపాధ్యాయుల నియామకాలు, ఉద్యోగోన్నతులతోపాటు కాంట్రాక్ట్ విధానంలో నియామకాలపై కూడా వింతయిన, విడ్డూరమైన ప్రతిపాదనలు చేసింది. విద్యా కమిషన్ బాధ్యులైన వ్యక్తులు తమ నివేదికపై వివరణ ఇస్తూ భవిష్యత్తులో నియమించే ఉపాధ్యాయులకే తక్కువ వేతనాలు చెల్లించాలని, సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయుల గురించి సిఫారసు చేయలేదని చెప్పారు. ఈ వివరణ కూడా దారుణంగా, అమానవీయంగానే ఉన్నది. ఎందుకంటే, ఇప్పటికే విద్యావాలంటీర్లు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ టీచర్లు, అవర్లీ బేస్డ్ టీచర్లు, పారా టీచర్లు, అకడమిక్ కన్సల్టెంట్ల పేరుతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో వేలాది మంది చాలా తక్కువ జీతాలతో ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో నూతన సిఫారసులు అమల్లోకి వస్తే విద్యారంగంలో శ్రమదోపిడీ చట్టబద్ధం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెస్తున్న జాతీయ విద్యా విధానం-2020లో ఉపాధ్యాయుల, అధ్యాపకుల వేతనాల విషయం ప్రస్తావన లేదు. పైగా ఉపాధ్యాయులను 'హైర్' చేసుకోవాలని కొత్త పదబంధాన్ని వాడింది. 'హైర్' అంటే తాత్కాలికంగా వారి సర్వీసును తక్కువ వేతనాలకు వినియోగించుకొని, నిర్ణీత కాలం తర్వాత బయటకు పంపడమే తప్ప, వారి ఉద్యోగాలకు భద్రత ఉండదు. మరి ఇప్పుడు తెలంగాణ విద్యా కమిషన్ సూచనలు కూడా అదే మార్గదర్శకాల కోవలోకి వచ్చాయని భావించవచ్చు. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో లక్షలాది మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వారంతా అతి తక్కువ వేతనాలకు పనిచేస్తున్నవారే! వారి స్థితిగతుల గురించి కమిషన్ మాటమాత్రమైనా ప్రస్తావించలేదు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు వారి శ్రమదోపిడీతో లాభాలను ఆర్జించడాన్ని కమిషన్ పట్టించుకోలేదు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఉపాధ్యాయుల వేతనాలు మన దేశంలో కన్నా ఎక్కువగా ఉన్నాయి. లక్సెంబర్గ్, స్విట్జర్లాండ్, కెనడా, జర్మనీ, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, నార్వే, డెన్మార్క్, ఇజ్రాయెల్, అమెరికా, క్యూబాలో ఉపాధ్యాయులకు ఎక్కువ జీతాలు ఇస్తున్నారు. ఉపాధ్యాయుల వేతనాలు తగ్గించాలని, అప్రెంటిస్ విధానం అమలు చేయాలని, ఉద్యోగోన్నతుల్లో వింత నిబంధనలు పెట్టాలంటూ ప్రభుత్వానికి విద్యా కమిషన్ సిఫారసులు చేయడం సమర్థనీయం కాదు. విద్య వాణిజ్యీకరణ అయిన తరుణంలో ఈ సూచనలు

విద్యావ్యాపారులకు మరిన్ని లాభాలు తెచ్చే విధంగా ఉన్నాయి. కమిషన్ సిఫారసుల్లో ఉపాధ్యాయుల వేతనాలు కనీస వేతనం కన్నా తక్కువ ఉండడం గమనార్హం! ప్రపంచవ్యాప్తంగా మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాల నయా ఉదారవాద ఆర్థిక విధానాల నేపథ్యంలో విద్య వాణిజ్యీకరణ, ప్రైవేటీకరణ పెరుగుతున్నది. ప్రభుత్వాలు విద్యకు కేటాయించే నిధులు తగ్గిపోతున్నాయి. విద్యారంగం పట్ల పాలకుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా అనేక దేశాల్లో ఉపాధ్యాయులు ఉద్యమించాల్సి వస్తున్నది. ఈ పరిస్థితుల్లో యువత ఉపాధ్యాయ ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బతీసేలా సిఫారసులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే సగానికిపైగా ఉపాధ్యాయులు చాలీచాలని జీతాలతో ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్నారు. అంతర్జాతీయ వేదికలు, వివిధ జాతీయ కమిషన్లు సూచించిన విధంగా ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థల్లో అత్యధిక వేతనాలు చెల్లించాలి. ప్రభుత్వం ఆదర్శ యజమానిగా నిలువాలి. అప్పుడే విద్యారంగంలో మార్పులు వచ్చి అందరికీ నాణ్యమైన విద్య అందుతుంది. లేదంటే ప్రతిభావంతులైన యువకులు ఈ వృత్తిలోకి రావడానికి ఇష్టపడరు. ఫలితంగా సమాజంలో నాణ్యమైన మానవ వనరుల నిర్మాణం జరగదు.'హైర్' అంటే తాత్కాలికంగా వారి సర్వీసును తక్కువ వేతనాలకు వినియోగించుకొని, నిర్ణీత కాలం తర్వాత బయటకు పంపడమే తప్ప, వారి ఉద్యోగాలకు భద్రత ఉండదు. మరి ఇప్పుడు తెలంగాణ విద్యా కమిషన్ సూచనలు కూడా అదే మార్గదర్శకాల కోవలోకి వచ్చాయని భావించవచ్చు. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో లక్షలాది మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వారంతా అతి తక్కువ వేతనాలకు పనిచేస్తున్నవారే! వారి స్థితిగతుల గురించి కమిషన్ మాటమాత్రమైనా ప్రస్తావించలేదు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు వారి శ్రమదోపిడీతో లాభాలను ఆర్జించడాన్ని కమిషన్ పట్టించుకోలేదు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఉపాధ్యాయుల వేతనాలు మన దేశంలో కన్నా ఎక్కువగా ఉన్నాయి. లక్సెంబర్గ్, స్విట్జర్లాండ్, కెనడా, జర్మనీ, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, నార్వే, డెన్మార్క్, ఇజ్రాయెల్, అమెరికా, క్యూబాలో ఉపాధ్యాయులకు ఎక్కువ జీతాలు ఇస్తున్నారు. ఉపాధ్యాయుల వేతనాలు తగ్గించాలని, అప్రెంటిస్ విధానం అమలు చేయాలని, ఉద్యోగోన్నతుల్లో వింత నిబంధనలు పెట్టాలంటూ ప్రభుత్వానికి విద్యా కమిషన్ సిఫారసులు చేయడం సమర్థనీయం కాదు. విద్య వాణిజ్యీకరణ అయిన తరుణంలో ఈ సూచనలు విద్యావ్యాపారులకు మరిన్ని లాభాలు తెచ్చే విధంగా ఉన్నాయి. ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బతీసేలా సిఫారసులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే సగానికిపైగా ఉపాధ్యాయులు చాలీచాలని జీతాలతో ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్నారు. అంతర్జాతీయ వేదికలు, వివిధ జాతీయ కమిషన్లు సూచించిన విధంగా ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థల్లో అత్యధిక వేతనాలు చెల్లించాలి. ప్రభుత్వం ఆదర్శ యజమానిగా నిలువాలి. అప్పుడే విద్యారంగంలో మార్పులు వచ్చి అందరికీ నాణ్యమైన విద్య అందుతుంది. లేదంటే ప్రతిభావంతులైన యువకులు ఈ వృత్తిలోకి రావడానికి ఇష్టపడరు. ఫలితంగా సమాజంలో నాణ్యమైన మానవ వనరుల నిర్మాణం జరగదు.

# మహానంది మండలంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు








మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలోని బుక్కాపురం, గాజులపల్లె, గ్రామాల్లో జనసేన పార్టీ జెండాలు ఆవిష్కరించి, కేకులు కట్ చేశారు. అలాగే మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు కాకర్ల శివ, చక్రపాణి కాకర్ల పుల్లయ్య, రమేష్, మహేశ్వరయ్య, రామకృష్ణ, చందు, రామసుబ్బయ్య, దుర్గ, నాగేషు, మహేంద్ర, రవి, విజయ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై మంత్రి ఉత్తమ్‌కు లేఖ రాసిన హరీష్ రావు

పల్లె వెలుగు



రిజర్వాయర్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపణ. కాలువల భూసేకరణకు రూ.30 కోట్లు కేటాయించాలని డిమాండ్ కొత్త ఆయకట్టు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్య కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన రిజర్వాయర్ల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఈ విషయంపై రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. అన్నపూర్ణ, రంగనాయకసాగర్, శ్రీకొమురవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ల అభివృద్ధి పనులు గత రెండేళ్లుగా నిలిచిపోయాయని లేఖలో పేర్కొన్నారు. 2020 నుంచి 2023 మధ్య కాలంలో ఈ రిజర్వాయర్ల ద్వారా ప్రధాన మరియు డిస్ట్రిబ్యూటరీ కాలువలను పూర్తి చేసి సిద్దిపేట జిల్లాలో సుమారు లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టించామని హరీష్ రావు తెలిపారు. ప్రతి యాసంగి కాలంలో కాలువల ద్వారా చెరువులు, కుంటలు, వాగులు, చెక్‌డ్యామ్‌లు మరియు నేరుగా ఆయకట్టుకు నీరు అందించడంతో రైతులకు ఎంతో మేలు జరిగిందని పేర్కొన్నారు. దీని వల్ల పంట దిగుబడులు కూడా గణనీయంగా పెరిగాయని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని ఆయన విమర్శించారు. గత 27 నెలలుగా రిజర్వాయర్ల అభివృద్ధికి సంబంధించి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, ఈ కాలంలో ఒక్క గజం కాలువ కూడా తవ్వలేదని హరీష్ రావు పేర్కొన్నారు. మైనర్ మరియు సబ్ మైనర్ కాలువల నిర్మాణానికి భూసేకరణ చేపట్టాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై పలుమార్లు లేఖల ద్వారా, ఫోన్ ద్వారా మరియు వ్యక్తిగతంగా కూడా మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు హరీష్ రావు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన "తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు" అనే నినాదం సిద్దిపేట జిల్లాలో అమలు చేసే అవకాశం ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వల్ల అది సాధ్యం కావడం లేదని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్ ప్యాకేజ్10 కోసం రూ.15 కోట్లు, రంగనాయకసాగర్ ప్యాకేజ్11 కోసం రూ.15 కోట్లు కేటాయించాలని హరీష్ రావు లేఖలో కోరారు. మొత్తం రూ.30 కోట్లు కేటాయిస్తే భూసేకరణ పూర్తయ్యి అదనంగా లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కొత్త ఆయకట్టు పనులు ముందుకు సాగడం లేదని హరీష్ రావు విమర్శించారు. వేలాది మంది రైతులు ఈ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారని, వెంటనే కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం నిధులు మంజూరు చేయాలని రైతుల తరపున ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇండోఅమెరికా ఒప్పందంపై నిరసన దీక్షలో మంత్రి సీతక్క

పల్లె వెలుగు




ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో ఆందోళన. దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన ఒప్పందాలను పునఃపరిశీలించాలని డిమాండ్. ప్రజల హక్కుల కోసం యువత పోరాటం అభినందనీయం. ఇండోఅమెరికా ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీలోని ఇండియన్ యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన నిరసన దీక్షలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండే ఏ ఒప్పందాన్నైనా కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. భారతదేశ స్వావలంబనను కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని, రైతులు, కార్మికులు మరియు సాధారణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. దేశ ప్రయోజనాలు, ప్రజల హక్కులను కాపాడే విషయంలో యువత ముందుండి పోరాడటం అభినందనీయమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి తమ అభిప్రాయాలను వ్యక్తపరచే హక్కు ఉందని ఆమె తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకునే నిర్ణయాలు ప్రజలకు మేలు చేసేలా ఉండాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## పర్యావరణ పరిరక్షణ అటవీ అభివృద్ధిపై ప్రీబడ్జెట్ సమీక్ష



**పల్లె వెలుగు**

సచివాలయంలో ఉన్నతాధికారులతో విస్తృత సమావేశం. అటవీ విస్తరణ, వన్యప్రాణి సంరక్షణపై సమగ్ర చర్చ. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో బడ్జెట్ కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పర్యావరణ మరియు అటవీ శాఖలకు సంబంధించిన ప్రీబడ్జెట్ సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ, అటవీ విస్తరణ, హరితాభివృద్ధి కార్యక్రమాల అమలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు మరియు అటవీ వనరుల సమర్థ వినియోగంపై ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చించారు. రాబోయే బడ్జెట్‌లో పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. సమావేశంలో రాష్ట్రంలో పచ్చదనం పెంపు కోసం చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని అధికారులు వివరించారు. అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు చేపట్టిన ప్రణాళికలు, హరితహారం వంటి కార్యక్రమాల అమలు పరిస్థితులు, అడవుల సంరక్షణ చర్యలు వంటి అంశాలను సమీక్షించారు. అటవీ ప్రాంతాల్లో వృక్ష సంపదను పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు సహజ వనరులను సంరక్షించాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వన్యప్రాణి సంరక్షణ అంశంపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అడవుల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వన్యప్రాణుల నివాస ప్రాంతాలను రక్షించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అడవుల్లో అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని ఆయన తెలిపారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ దిశగా ప్రజల భాగస్వామ్యాన్ని కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా అటవీ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజల జీవనోపాధికి ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. అడవులపై ఆధారపడిన గిరిజనులు మరియు గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా అటవీ ఆధారిత అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. ప్రకృతి వనరులను పరిరక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో పర్యావరణ పరిరక్షణతో పాటు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే విధంగా ప్రాధాన్యతా అంశాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ సమతుల్య విధానాన్ని అమలు చేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు: కౌన్సిలర్ ఈద ప్రవీణ్



**పల్లె వెలుగు**

:మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని బి ఆర్ఎస్ పార్టీ ఏడవ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్ అన్నారు.శనివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రం ఏడో వార్డు లో మాజీమంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు ముస్లింలకు స్థానిక కౌన్సిలర్ ఈద ప్రవీణ్ ఆధ్వర్యంలో సహాబా మసీద్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్ర మాసమన్నారు.రంజాన్ మాసంలో ముస్లింలు సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని రోజా విరమించే సాయంత్రపు భోజనాన్ని ఇఫ్తార్ విందు అంటారని,ఇది ఖర్జూరాలు,నీరు లేదా పండ్లతో మొదలై సాంప్రదాయ వంటకాలతో కూడిన రుచికరమైన విందుగా మారుతుందన్నారు.కుటుంబ సభ్యులు,స్నేహితులు సమాజంతో కలిసి భోజనం చేయడం,పరస్పర స్నేహభావం,ఐక్యతను పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మౌల్ సాబ్ మౌలానా అక్రం, కాంట్రాక్టర్ జలీల్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గౌస్,ధైద కృష్ణ,రఫీ,హుస్సేన్, సాదక్ అలీ సాబ్, అస్సాన్, యాసిన్, యాకూబ్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రెండు ముఖాలు -రాహుల్‌గాంధీ

**పల్లె వెలుగు**

కాంగ్రెస్ రెండు ముఖాలు, రెండు నాలుకల ధోరణి ప్రపంచానికి మరోసారి వెల్లడయ్యింది. లోక్‌సభ స్పీకర్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ నాయకత్వంలోని విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిన రోజే తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చేశారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్ బీఆర్ఎస్‌లోనే ఉన్నారని తీర్పు చెప్పారు. కాంగ్రెస్ రెండు ముఖాలు, రెండు నాలుకల ధోరణి ప్రపంచానికి మరోసారి వెల్లడయ్యింది. లోక్‌సభ స్పీకర్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ నాయకత్వంలోని విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిన రోజే తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చేశారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్ బీఆర్ఎస్‌లోనే ఉన్నారని తీర్పు చెప్పారు. వారు పార్టీ ఫిరాయించినట్టు ఆధారాలు లేవని చెప్పుకొచ్చారు. దీంతో పార్టీ ఫిరాయించిన మొత్తం పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పరిశుద్ధులైపోయారన్నమాట. ఈ తతంగం రాహుల్‌కు తెలియకుండా జరిగిందంటే కాంగ్రెస్ వాళ్లే నమ్మరు. రాజ్యాంగ గ్రంథాన్ని చేతులో పట్టుకొని పర్యటనలు చేస్తున్న రాహుల్.. తన తండ్రి రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన చట్టానికి తూట్లు పొడవడం విషాదం. సుమారు నాలుగు దశాబ్దాల తర్వాత లోక్‌సభ స్పీకర్ అవిశ్వాస తీర్మానం ఎదుర్కొన్నారు. స్పీకర్‌ను కుర్చీ నుంచి దించే బలం తమకు లేదని, ఆ తీర్మానం వీగిపోతుందని కాంగ్రెస్ నేతలతోపాటు అందరికీ ముందుగానే తెలుసు. అయినా కూడా తీర్మానం ప్రవేశపెట్టారు. ఆనాడు ఫిరాయింపుల చట్టం తెచ్చినప్పుడు రాజీవ్‌గాంధీ పేర్కొన్న కారణాలు, అభ్యంతరాలను ఇప్పుడు తీర్మానం పెట్టడానికి కారణాలుగా కాంగ్రెస్ నేతలు పరిగణనలోకి తీసుకున్నారు. అయితే అవే కారణాలు, అభ్యంతరాలు తెలంగాణ అసెంబ్లీలోనూ రెండేండ్లుగా ఉన్నాయి. తెలంగాణలో జరుగుతున్న ప్రజాస్వామ్య హననాన్ని కండ్లారా చూస్తున్న రాహుల్.. అక్కడ లోక్‌సభలో ప్రజాస్వామ్యం నశించిందంటూ గొంతు చించుకోవడం హాస్యాస్పదం. రాహుల్ ద్వంద్వ వైఖరి చూసి దేశ ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని, విపక్ష సభ్యులైన తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని, 8 మంది ఎంపీలను అక్రమంగా సస్పెండ్ చేశారని, విపక్ష మహిళా ఎంపీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, కాంగ్రెస్‌కు చెందిన మాజీ ప్రధానులను అధికారపక్షం విమర్శిస్తున్నా.. స్పీకర్ నియంత్రించలేకపోయారని కాంగ్రెస్ నాయకత్వంలోని 118 మంది లోక్‌సభ సభ్యులు ఫిబ్రవరి 10న అవిశ్వాసానికి నోటీస్ ఇచ్చారు. మార్చి 11న సభలో సుదీర్ఘ వాదోపవాదాల తర్వాత మూజువాణి ఓటుతో తీర్మానం వీగిపోయింది. విశేషమేమిటంటే తెలంగాణలోని కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభా నాయకుడుగా ఉన్న అసెంబ్లీలో కూడా అవే సందర్భాలు, ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులకు మాట్లాడే అవకాశం లేకుండా మైక్ కట్ చేస్తున్నారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు, కేటీఆర్ పలుమార్లు సభలో ప్రస్తావించారు. ప్రజల సమస్యలపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్న శాసనసభ్యులు సస్పెన్షన్‌కు గురయ్యారు. బీఆర్ఎస్‌కు చెందిన మహిళా శాసన సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని సభా నాయకుడే అవమానించారు. 'ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా?' అన్నట్టుగా సభా నాయకుడి అడుగుజాడల్లోనే అధికారపక్ష సభ్యులు కూడా నిండు సభలో బూతులు మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడ్డారు. మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీని లోక్‌సభ వేదికగా విమర్శిస్తుంటే తట్టుకోలేని రాహుల్, ఇక్కడ అసెంబ్లీ వేదికగా మాజీ సీఎం కేసీఆర్‌ను కాంగ్రెస్ నేతలు అమానుషమైన పదాలతో దుర్భాషలాడుతుంటే మాత్రం ఏనాడూ కల్పించుకోలేదు. సొంత పార్టీ పాలిస్తున్న రాష్ట్రంలో స్పీకర్ సమక్షంలోనే అప్రజాస్వామిక ఘటనలు వరుసగా జరుగుతుంటే గుర్తించకుండా, సవరించకుండా లోక్‌సభలో మాత్రం తమకు అన్యాయం జరిగిందని హడావుడి చేయడం కాంగ్రెస్ రెండు ముఖాల ధోరణికి అద్దం పడుతున్నది. అన్నిటికంటే ముఖ్యంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు ఫిరాయించిన పదిమంది శాసనసభ్యులకు క్లీన్ చిట్ ఇవ్వడం వెనుక రాహుల్ ఆలోచన ఉన్నదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ప్రకటన నిజమే అనిపిస్తున్నది. పార్టీ ముఖ్యమంత్రి, పార్టీ పరిశీలకులతో కాంగ్రెస్ కండువాలు కప్పించుకోవడం, కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో బహిరంగంగా పాల్గొని అసెంబ్లీలో సైతం అధికారపక్షానికి కేటాయించిన సీట్లలో కూర్చోవడం, లోక్‌సభ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున బహిరంగంగా ప్రచారం చేయడం కూడా పార్టీ ఫిరాయించారని అనడానికి ఆధారాలు కాకపోవడం చట్టసభల్లో పతనమవుతున్న విలువలకు తార్కాణం. బీఆర్ఎస్ తరఫున గెలిచిన శాసనసభ్యుడు తన పదవికి రాజీనామా చేయకుండా కాంగ్రెస్ టికెట్‌పై లోక్‌సభకు పోటీ చేయడం కూడా ఫిరాయింపునకు సరైన ఆధారం కాదంటే అంతకన్నా ఘోరం ఇంకోటి ఉంటుందా? వెంట్రుకలు, గోర్లను ఆధారాలుగా చేసుకుని పోలీసులు నేరస్థులను గుర్తిస్తున్న ఈ రోజుల్లో పార్టీ బీఫామ్, నామినేషన్, అఫిడవిట్, ఎన్నికల కమిషన్ గుర్తు కేటాయింపు, పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్ల నియామకం, బ్యాలెట్, కౌంటింగ్, రిజల్ట్ ప్రసార, ప్రచార మాధ్యమాలు, ఓటర్లు ఇవన్నీ ఉత్తవేనా? ఆధారాలు కావా? ఇదెక్కడి న్యాయం? సొంత పార్టీ పాలనలో ఉన్న రాష్ట్రంలో ఇంత ఘోరం జరుగుతున్నా జ్ఞానేంద్రియాలు మూసుకున్న రాహుల్ గాంధీ.. లోక్‌సభలో చేసే హడావుడికి విశ్వసనీయత ఏముంటుంది? ఈ ఫిరాయింపులపై స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసి, విన్నపాలు చేసి విసిగిపోయి, అలవికాని కాలయాపనతో సహించలేక న్యాయస్థానం తలుపు తట్టడంతోనైనా ఇన్నాళ్లకు తీర్పు వెలువడింది. లేకుంటే పుణ్యకాలం గడిచిపోయేదే. శాసనసభా



పక్షం చట్టబద్ధమైన చీలిక, విలీనం వేరు. ఫిరాయింపులు వేరు. కానీ ఈ రెండింటిని ఒకే గాటన కట్టి మీరు చేయలేదా? అని కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌పై అర్థరహితంగా ఎదురుదాడికి దిగుతున్నారు. 2004లో తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కోసం ప్రజలు ఉద్యమస్ఫూర్తితో గెలిపించిన 26 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో పదిమందిని తమ వైపు తిప్పుకొన్న కాంగ్రెస్ చరిత్ర నేటి నేతలకు తెలియదా? ఆ మాటకొస్తే ఫిరాయింపుల పితామహులు కాంగ్రెస్ నేతలు కాదా? బ్రిటిష్ ఇండియా చట్టం-1935 ప్రకారం 1937లో జరిగిన ఆరు రాష్ట్రాల ఎన్నికల్లో అధికారం కోసం ముస్లింలీగ్ ఎమ్మెల్యేలను చేర్చుకున్న చరిత్ర కాంగ్రెస్‌ది కాదా? 90 ఏండ్లుగా ఫిరాయింపుల తంతును కాంగ్రెస్ కొనసాగిస్తూనే ఉన్నది. 1978లో జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 60 మంది జనతా పార్టీ సభ్యుల్లో 56 మందిని కాంగ్రెస్ చేర్చుకోలేదా? 1967లో హరియాణాలో స్వతంత్ర ఎమ్మెల్యే గయా లాల్‌ను కాంగ్రెస్ పార్టీ చేర్చుకున్నది. ఆయన కాంగ్రెస్ నుంచి యునైటెడ్ ఫ్రంట్‌కు వెళ్లారు. మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ నుంచి తిరిగి యునైటెడ్ ఫ్రంట్‌లో జాయిన్ అయ్యారు. ఇదంతా ఒక్క రోజులో, అదీ 9 గంటల్లో జరిగింది. అందుకే కదా 'ఆయారాం గయా రాం' అనే నానుడి స్థిరపడింది. ఈ చారిత్రక ఉదంతంలో కాంగ్రెస్ పాత్రను, ఘన చరిత్రను ఆ పార్టీ నేతలు కాదనగలరా? స్పీకర్ పదవికి రాజ్యాంగం అసాధారణమైన అధికారాలను కట్టబెట్టింది. అందులో విచక్షణాధికారం ఒకటి. అది ఇలా వికటిస్తుందని రాజ్యాంగ నిర్మాతలు నాడు ఊహించి ఉండరు. స్పీకర్ నిర్ణయాల్లో పక్షపాతం చోటు చేసుకున్నప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటాయని చాలా సందర్భాల్లో రుజువయింది. కొంతకాలం క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఏమీ జరగదు. ఉపఎన్నికలు రావు' అని ధీమా వ్యక్తం చేసినప్పుడే ఫిరాయింపుల ప్రహసనం ఎలా ముగుస్తుందో అందరికీ అర్థమైంది. కానీ మినుకుమినుకుమన్న ఆశ ఇప్పుడు ఆవిరైపోయింది. ఫిరాయింపుల విషయంలో స్పీకర్ తీర్పుపై బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించిన సుప్రీంకోర్ట్ ఇప్పుడు ఫిరాయింపులపై ఏం చెప్తుందో అనే ఉత్కంఠ నెలకొన్నది. రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి మకిలి అంటించే కుతంత్రాలను తిప్పికొడుతూ న్యాయస్థానాలు ఎన్నో తీర్పులను వెలువరించాయి. అవి చరిత్ర గతిని మార్చాయి. ఫిరాయింపులకు వక్రభాష్యాలు చెప్తున్న వైపరీత్యాలకు సుప్రీంకోర్ట్ ముగింపు పలుకుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.

# బీజేపీ ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ కన్వీనర్‌గా రిటైర్డ్ కల్నల్ సుంకర శ్రీనివాసరావు





తెలంగాణ రాష్ట్రంలో మాజీ సైనికుల గుర్తింపు, వారి సమస్యల పరిష్కారం , సైనికులు రాజకీయంగా ఎదగడానికి ఒక వేదిక అవసరం అనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సెల్‌కు కన్వీనర్‌గా సూర్యాపేట జిల్లా వాసి రిటైర్డ్ కల్నల్ సుంకర శ్రీనివాసరావు ని నియమించారు. రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా మాజీ సైనికుల సంక్షేమం కోసం సేవలందిస్తున్న అఖిల భారత పూర్వ సైనిక్ సేవా పరిషత్ తెలంగాణ ప్రాంత రాష్ట్ర అధ్యక్షులు రిటైర్డ్ కల్నల్ సుంకర శ్రీనివాసరావు సేవలను గుర్తించి, రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఈ బాధ్యతలను వారికి అప్పగించింది. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్ర అధ్యక్షులు యన్. రామచంద్రరావు , రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ , జాతీయ బీజేపీ బీసీ అధ్యక్షులు డా. లక్ష్మణ్ , చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , ఎమ్మెల్సీ కొత్త అంజి రెడ్డి ఇతర నాయకులను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కల్నల్ సుంకర శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్రంలోని మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే రాష్ట్రంలోని వివిధ జిల్లాల మాజీ సైనికుల అసోసియేషన్లతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను కూలంకషంగా చర్చించి రాష్ట్ర నాయకత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అఖిల భారత పూర్వ సైనిక్ సేవా పరిషత్ సభ్యులు , భూపాలపల్లి, సిద్దిపేట తదితర జిల్లాల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# స్పీకర్ తీర్పు.. ప్రజాస్వామ్యానికి ముప్పు

పల్లె వెలుగు

తెలంగాణ రాజకీయాల్లో ఇటీవల జరిగిన పరిణామం ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నది. బీఆర్ఎస్ టికెట్ మీద గెలిచి, కాంగ్రెస్ రాజకీయ కార్యకలాపాల్లో బహిరంగంగా పాల్గొన్న ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిపై నమోదైన ఫిరాయింపు కేసుల్లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన క్లీన్‌చిట్ ఇప్పుడు తీవ్ర రాజకీయ, రాజ్యాంగపరమైన చర్చకు దారితీసింది. బీఆర్ఎస్ దృష్టిలో ఇది కేవలం ఒక న్యాయపరమైన నిర్ణయం కాదు. తెలంగాణ రాజకీయాల్లో ఇటీవల జరిగిన పరిణామం ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నది. బీఆర్ఎస్ టికెట్ మీద గెలిచి, కాంగ్రెస్ రాజకీయ కార్యకలాపాల్లో బహిరంగంగా పాల్గొన్న ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిపై నమోదైన ఫిరాయింపు కేసుల్లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన క్లీన్‌చిట్ ఇప్పుడు తీవ్ర రాజకీయ, రాజ్యాంగపరమైన చర్చకు దారితీసింది. బీఆర్ఎస్ దృష్టిలో ఇది కేవలం ఒక న్యాయపరమైన నిర్ణయం కాదు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు రూపొందించిన రాజ్యాంగ నిబంధనలనే బలహీనపరిచే చర్యగా వారు భావిస్తున్నారు. ప్రజలు ఒక పార్టీ సిద్ధాంతం, విధానాలను నమ్మి ఓటు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధులు పదవిలో ఉండగానే మరో పార్టీలో చేరితే అది ప్రజల తీర్పును అవమానించినట్టే అవుతుందని పార్టీ నాయకత్వం పేర్కొంటున్నది. భారత రాజకీయాల్లో పార్టీ మార్పులు ఎన్నో దశాబ్దాలుగా పెద్ద సమస్యగా ఉన్నాయి. ఎన్నికైన ప్రతినిధులు అధికారానికి దగ్గరగా ఉండటానికి పార్టీలు మార్చడం ఒక రాజకీయ వ్యాపారంలా మారింది. ఈ పరిస్థితిని అరికట్టడానికి 1985లో కేంద్రం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తీసుకొచ్చింది. రాజ్యాంగ సవరణ ద్వారా 10వ షెడ్యూల్‌లో చేర్చింది. ఈ చట్టం ప్రకారం ఒక పార్టీ టికెట్‌పై గెలిచిన ప్రజాప్రతినిధి స్వచ్ఛందంగా ఆ పార్టీ సభ్యత్వాన్ని వదిలినా, లేదా మరో పార్టీకి మద్దతుగా వ్యవహరించినా అనర్హతకు గురవుతారు. ఈ చట్టం ప్రధాన ఉద్దేశం ప్రజల ఓటు విలువను కాపాడటం. ప్రజలు ఎంచుకున్న పార్టీకి వ్యతిరేకంగా ప్రజాప్రతినిధులు వ్యవహరించకుండా నిరోధించడం. తెలంగాణలో జరిగిన రాజకీయ పరిణామాలు రాష్ట్ర ప్రజల ముందే చాలా స్పష్టంగా ఉన్నాయి. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు తర్వాత కాంగ్రెస్ కార్యక్రమాల్లో బహిరంగంగా పాల్గొన్నారు. ఆ జాబితాలో ముఖ్యంగా ప్రస్తావనలో ఉన్న ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, టీ ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాదయ్య, ఎం సంజయ్‌కుమార్. ప్రజల ముందు కాంగ్రెస్ నాయకులతో సమావేశాలు కావడం, ఆ పార్టీ కండువాలు ధరించడం, ఎన్నికల ప్రచారాల్లో



పాల్గొనడం వంటి అనేక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ ఫిర్యాదులో పేర్కొన్నది. ప్రజల తీర్పును అపహాస్యం చేసే రాజకీయాలుగా అభివర్ణిస్తున్నది. పార్టీ ఫిరాయింపుల అంశంపై సుప్రీంకోర్టు గతంలో కీలక తీర్పులు ఇచ్చింది. కిహోటో హోలోహన్ వర్సెస్ జచిల్హు కేసులో స్పీకర్ నిర్ణయాలు న్యాయపరిశీలనకు లోబడి ఉంటాయని కోర్టు స్పష్టం చేసింది. కేశం మేఘచంద్రసింగ్ వర్సెస్ మణిపూర్ అసెంబ్లీ స్పీకర్ కేసులో ఫిరాయింపు కేసులను ఎక్కువకాలం పెండింగ్‌లో ఉంచకూడదని, సాధారణంగా మూడు నెలలలోపు నిర్ణయం తీసుకోవాలని కోర్టు తేల్చిచెప్పింది. ఈ మార్గదర్శకాలు ఉన్నప్పటికీ తెలంగాణలో ఈ కేసులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి చివరకు క్లీన్‌చిట్‌తో ముగియడం అనేక అనుమానాలకు దారితీసింది. బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పు అత్యంత పవిత్రమైనది. ప్రజలు ఒక పార్టీ సిద్ధాంతాన్ని నమ్మి ఓటు వేస్తే ఆ పార్టీ తరఫున గెలిచిన ప్రజాప్రతినిధులు మరో పార్టీలో చేరడం రాజకీయ నైతికతకు విరుద్ధం. ఇలాంటి పరిణామాలు కొనసాగితే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుంది అని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఆకర్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రక్రియను ఆపరేషన్ ఆకర్ష్‌గా బీఆర్ఎస్ నేతలు పేర్కొంటున్నారు. ప్రతిపక్షాన్ని బలహీనపరచడానికి ఎన్నికైన ప్రజాప్రతినిధులను రాజకీయ ఒత్తిడులతో లేదా ఇతర ప్రలోభాలతో పార్టీ మారేలా చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని చెప్తున్నారు. ప్రజలు ఒక పార్టీకి ఓటు వేస్తే గెలిచిన ప్రతినిధులు మధ్యలో పార్టీ మారితే అది ప్రజల తీర్పును పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్టే అవుతుందని వాదిస్తున్నారు. పార్టీ ఫిరాయింపుల పట్ల స్పీకర్ తీసుకున్న నిర్ణయం మూడు ముఖ్యమైన ప్రమాదాలను సూచిస్తున్నది. ప్రజల ఓటు విలువ తగ్గిపోవడం, ప్రజలు ఒక పార్టీకి ఓటు వేసి గెలిపించిన తర్వాత ఆ ఎమ్మెల్యే మరో పార్టీలో చేరితే ప్రజల తీర్పు అర్థం లేకుండా పోయి, రాజకీయ నైతికత దెబ్బతిని, పదవిని కాపాడుకుంటూ పార్టీలు మార్చే రాజకీయ వ్యవస్థపై ప్రజల్లో అవిశ్వాసం పెంచుతుంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు కాకపోతే చట్టాలపై ప్రజలు నమ్మకం కోల్పోతారు. రాజకీయ ఒత్తిళ్లతోనే స్పీకర్ నిర్ణయం తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మొత్తానికి ఈ తీర్పు ద్వారా ఫిరాయింపులపై చెడు సంప్రదాయానికి స్పీకర్ నాంది పలికారు. స్పీకర్ నిర్ణయాన్ని న్యాయస్థానంలో సవాల్ చేస్తామని బీఆర్ఎస్ ఇప్పటికే ప్రకటించింది. అవసరమైతే హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపింది. ఈ పోరాటం కేవలం ఎమ్మెల్యేల అనర్హత కోసం మాత్రమే కాదు, ఇది ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటం. తెలంగాణ రాజకీయాల్లో తాజా పరిణామం ఒక కీలక ప్రశ్నను ముందుకు తెస్తున్నది. ప్రజల ఓటు అత్యంత పవిత్రమైనది. ఆ తీర్పును గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత. పార్టీ ఫిరాయింపులను అంగీకరించకపోతేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. లేకపోతే ప్రజల తీర్పు విలువ తగ్గిపోతుంది. అంతేకాకుండా చట్టసభల్లో చేసిన చట్టాల అమలు సక్రమంగా జరుగకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం సన్నగిల్లుతుంది. తెలంగాణలో ప్రారంభమైన ఈ రాజకీయ, న్యాయ పోరాటం ఇప్పుడే ముగిసేలా కనిపించడం లేదు. ప్రజాస్వామ్య విలువలను కాపాడే పోరాటంగా కొనసాగనుంది.మధ్యలో పార్టీ మారితే అది ప్రజల తీర్పును పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్టే అవుతుందని వాదిస్తున్నారు. పార్టీ ఫిరాయింపుల పట్ల స్పీకర్ తీసుకున్న నిర్ణయం మూడు ముఖ్యమైన ప్రమాదాలను సూచిస్తున్నది. ప్రజల ఓటు విలువ తగ్గిపోవడం, ప్రజలు ఒక పార్టీకి ఓటు వేసి గెలిపించిన తర్వాత ఆ ఎమ్మెల్యే మరో పార్టీలో చేరితే ప్రజల తీర్పు అర్థం లేకుండా పోయి, రాజకీయ నైతికత దెబ్బతిని, పదవిని కాపాడుకుంటూ పార్టీలు మార్చే రాజకీయ వ్యవస్థపై ప్రజల్లో అవిశ్వాసం పెంచుతుంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు కాకపోతే చట్టాలపై ప్రజలు నమ్మకం కోల్పోతారు. రాజకీయ ఒత్తిళ్లతోనే స్పీకర్ నిర్ణయం తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మొత్తానికి ఈ తీర్పు ద్వారా ఫిరాయింపులపై చెడు సంప్రదాయానికి స్పీకర్ నాంది పలికారు. స్పీకర్ నిర్ణయాన్ని న్యాయస్థానంలో సవాల్ చేస్తామని బీఆర్ఎస్ ఇప్పటికే ప్రకటించింది. అవసరమైతే హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపింది. ఈ పోరాటం కేవలం ఎమ్మెల్యేల అనర్హత కోసం మాత్రమే కాదు, ఇది ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటం. తెలంగాణ రాజకీయాల్లో తాజా పరిణామం ఒక కీలక ప్రశ్నను ముందుకు తెస్తున్నది. ప్రజల ఓటు అత్యంత పవిత్రమైనది. ఆ తీర్పును గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత. పార్టీ ఫిరాయింపులను అంగీకరించకపోతేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. లేకపోతే ప్రజల తీర్పు విలువ తగ్గిపోతుంది. అంతేకాకుండా చట్టసభల్లో చేసిన చట్టాల అమలు సక్రమంగా జరుగకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం సన్నగిల్లుతుంది. తెలంగాణలో ప్రారంభమైన ఈ రాజకీయ, న్యాయ పోరాటం ఇప్పుడే ముగిసేలా కనిపించడం లేదు. ప్రజాస్వామ్య విలువలను కాపాడే పోరాటంగా కొనసాగనుంది.

# విలువలేని విద్యా కమిషన్ రిపోర్ట్ –తెలంగాణ

పల్లె వెలుగు

తెలంగాణ విద్యాశాఖ కమిషన్ రూపొందించిన తెలంగాణ విద్యా విధానం– 2026 నివేదిక విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఎన్నో సందేహాలను మిగిల్చింది. కమిషన్ రిపోర్టు కన్ఫ్యూజన్‌గా ఉన్నది. త్రిభాషా అమలు ప్రతిపాదనలో మాతృభాష కంటే ఆంగ్ల భాషకే ప్రాధాన్యత నిచ్చే విధంగా కమిషన్ సూచనలు చేయడం, ప్రీప్రైమరీ విద్య నుంచి తప్పనిసరిగా ఆంగ్ల భాషలోనే బోధించాలని కమిషన్ ప్రతిపాదించడం విడ్డూరంగా ఉన్నది. మాతృభాష పరిరక్షణకు కమిషన్ ఎటువంటి ప్రతిపాదన చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అందరిలో సందేహాలను మిగిల్చింది. తెలంగాణ విద్యాశాఖ కమిషన్ రూపొందించిన తెలంగాణ విద్యా విధానం– 2026 నివేదిక విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఎన్నో సందేహాలను మిగిల్చింది. కమిషన్ రిపోర్టు కన్ఫ్యూజన్‌గా ఉన్నది. త్రిభాషా అమలు ప్రతిపాదనలో మాతృభాష కంటే ఆంగ్ల భాషకే ప్రాధాన్యత నిచ్చే విధంగా కమిషన్ సూచనలు చేయడం, ప్రీప్రైమరీ విద్య నుంచి తప్పనిసరిగా ఆంగ్ల భాషలోనే బోధించాలని కమిషన్ ప్రతిపాదించడం విడ్డూరంగా ఉన్నది. మాతృభాష పరిరక్షణకు కమిషన్ ఎటువంటి ప్రతిపాదన చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అందరిలో సందేహాలను మిగిల్చింది. తెలంగాణ విద్యా కమిషన్



నివేదిక విమర్శలకు గురవుతున్నది. స్కూల్ ఎడ్యుకేషన్ ప్రతిపాదనలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుతో మాత్రమే మెరుగైన ఫలితాలు సాధించగలమని, ప్రస్తుతం నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలను రద్దు చేయడమే ప్రత్యామ్నాయమని ప్రతిపాదించింది. కానీ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధి చేయడం ప్రభుత్వ బాధ్యత అని కమిషన్ సూచించలేదు. కొత్తగా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఏర్పాటు చేయకూడదని, గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న మినీ గురుకులాలను రద్దు చేయాలని, అన్ని సొసైటీల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను కూడా తీసేయాలని ప్రతిపాదించడం చాలా దారుణం. ఎస్‌ఎస్‌సీ, ఇంటర్మీడియట్ బోర్డులను కలపాలన్న ప్రతిపాదన అర్థరహితం. కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాసే విధంగా, గ్రామీణ ప్రాంత విద్యాసంస్థలు, విద్యార్థులకు ప్రతికూలం. 12వ తరగతికి మాత్రమే బోర్డు పరీక్ష నిర్వహించాలని, ఎప్‌సెట్ పరీక్షను రద్దుచేసి 12వ తరగతి మార్కుల ఆధారంగానే ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ సీట్లను కేటాయించాలని కమిషన్ ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనతో జాతీయస్థాయిలో నిర్వహించే నీట్, జేఈఈ వంటి పోటీ పరీక్షల్లో రాష్ట్రం నుంచి ఉత్తీర్ణత సాధించే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గే ప్రమాదం ఉన్నది. 12వ తరగతి వరకు ఉత్తీర్ణత మార్కులు 45 శాతం యూజీ/పీజీ ఉత్తీర్ణత మార్కులు 50 శాతానికి పెంచడంతో విద్యార్థులు ఒత్తిడికి గురవుతారు. ఈ ప్రతిపాదన గ్రామీణ ప్రాంత విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పాలిటెక్నిక్ విద్యను ఇంజినీరింగ్ లేటరల్ ఎంట్రీలో బంద్ చేయడం, ఇంటర్మీడియట్‌తో సమానంగా విద్యార్హతను కల్పించాలని చెప్పడం వింతగా ఉన్నది. 15 వందల మంది విద్యార్థులతో కూడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అనుబంధంగా 200 మంది విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కమిషన్ నివేదికలో సూచించింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో చదివే పేద విద్యార్థులు 200 మంది మాత్రమే ఉంటారా? డీఎడ్‌ను టీచర్ ఉద్యోగార్హతగా భావించవద్దని పేర్కొన్నది. ఈ విధంగా ఆచరణ యోగ్యం, అర్థంపర్థంలేని, సంక్లిష్టమైన ప్రతిపాదనలతో విద్యా కమిషన్ రూపొందించిన తెలంగాణ విద్యా విధానం– 2026 నివేదికను విలువ లేని నివేదికగానే విద్యార్థి లోకం చూస్తున్నది.

## గల్ఫ్ యుద్ధం -సమస్యల సుడిగుండం




ఒక దేశంలో జరిగిన సంఘటన మరొక దేశంలో ఆర్థిక ప్రభావాన్ని చూపుతుంది. గల్ఫ్ ప్రాంతంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇరాన్–గల్ఫ్ ఉద్రిక్తతలు, చమురు సరఫరా మార్గాల్లో ఏర్పడిన ప్రమాదాలు, సముద్ర మార్గాల్లో అస్థిరత వంటి అంశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఈ ప్రభావం నుంచి భారతదేశం కూడా మినహాయింపు కాదు. ఒక దేశంలో జరిగిన సంఘటన మరొక దేశంలో ఆర్థిక ప్రభావాన్ని చూపుతుంది. గల్ఫ్ ప్రాంతంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇరాన్–గల్ఫ్ ఉద్రిక్తతలు, చమురు సరఫరా మార్గాల్లో ఏర్పడిన ప్రమాదాలు, సముద్ర మార్గాల్లో అస్థిరత వంటి అంశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఈ ప్రభావం నుంచి భారతదేశం కూడా మినహాయింపు కాదు. ఆయిల్ ధరల పెరుగుదల నుంచి రైతుల పంట ధరల పతనం వరకు అనేక రంగాలు ఈ సంక్షోభంతో కుదేలవుతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు, వస్తువుల ధరలు పెరుగుతాయి. దీనివల్ల ద్రవ్యోల్బణం మరింత ఎక్కువవుతుంది. మన దేశం ఉపయోగించే ఎల్‌ఎన్‌జీ, ఎల్‌పీజీలో పెద్ద భాగం గల్ఫ్ దేశాల నుంచే వస్తున్నది. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు ఏర్పడితే ఈ సరఫరా వ్యవస్థ వెంటనే ప్రభావితమవుతుంది. సముద్ర మార్గాల్లో ప్రమాదాలు, షిప్పింగ్ ఖర్చులు పెరగడం లేదా సరుకు రవాణా ఆలస్యం కావడం వల్ల గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. దీనివల్ల దేశంలోని అనేక పరిశ్రమలు దెబ్బతింటాయి. ఫర్టిలైజర్ ప్లాంట్లు, కెమికల్ ఇండస్ట్రీలు, పవర్ ప్లాంట్లు వంటి రంగాలు గ్యాస్‌పై ఎక్కువగా ఆధారపడి ఉంటాయి. ఈ రంగాలకు సరఫరా తగ్గితే ఉత్పత్తి కూడా తగ్గిపోతుంది. చివరికి వ్యవసాయ రంగంపై కూడా దీని ప్రభావం పడుతుంది. ఫర్టిలైజర్ తయారీ తగ్గిపోతే మార్కెట్‌లో ఎరువుల కొరత ఏర్పడుతుంది. ఫలితంగా ఎరువుల ధరలు పెరుగుతాయి. చివరకు వ్యవసాయ ఉత్పత్తి ఖర్చు పెరిగి ఆహార ధాన్యాల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. చమురు ధరలు పెరిగినప్పుడు భారతదేశానికి ఒక ముఖ్యమైన సమస్య రూపాయి విలువ తగ్గడం. భారత్ తన అవసరాల కోసం భారీగా చమురు దిగుమతి చేసుకుంటున్నది. చమురు ధరలు పెరిగితే మరింత ఎక్కువ డాలర్లు అవసరం అవుతాయి. దీంతో డాలర్‌కు డిమాండ్ పెరిగి రూపాయి విలువ క్రమంగా తగ్గుతుంది. రూపాయి విలువ తగ్గితే విదేశాల నుంచి దిగుమతి చేసే ప్రతి వస్తువు ఖరీదవుతుంది. గల్ఫ్ దేశాలు భారతదేశానికి ఒక అత్యంత ముఖ్యమైన ఎగుమతి మార్కెట్. భారత్ నుంచి పంపే మొత్తం ఎగుమతుల్లో దాదాపు 17 శాతం గల్ఫ్ ప్రాంతానికి వెళ్తాయి. ముఖ్యంగా బాస్మతి బియ్యం, టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రొడక్ట్స్, ఎలక్ట్రానిక్స్, నిర్మాణ సామగ్రి వంటి అనేక వస్తువులు గల్ఫ్ దేశాల్లో మంచి డిమాండ్ కలిగి ఉంటాయి. అయితే ప్రస్తుతం ఆ ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు ఏర్పడితే సముద్ర మార్గాలు ప్రమాదకరంగా మారుతాయి. గల్ఫ్ దేశాల మరో ముఖ్యమైన అంశం అక్కడ పనిచేస్తున్న లక్షలాది భారతీయులు. గల్ఫ్ ప్రాంతంలో నిర్మాణ రంగం, సేవా రంగం, ఆయిల్, గ్యాస్ పరిశ్రమల్లో పెద్ద సంఖ్యలో భారతీయ కార్మికులు పనిచేస్తున్నారు. వారు ప్రతి సంవత్సరం తమ కుటుంబాలకు పంపే డబ్బు భారత ఆర్థిక వ్యవస్థకు ఎంతో కీలకమైన ఆదాయం. 202425 సంవత్సరంలో విదేశాల నుంచి భారత్‌కు వచ్చిన మొత్తం రెమిటెన్సెస్ దాదాపు 135 బిలియన్ డాలర్లు. ఇందులో గణనీయమైన భాగం గల్ఫ్ దేశాల నుంచే వచ్చింది. గల్ఫ్ ప్రాంతంలో జరిగే యుద్ధ ప్రభావం చమురు ధరల నుంచి ప్రారంభమై ఎగుమతులు, ఉద్యోగాలు, కుటుంబాల ఆదాయం వరకు అనేక స్థాయిల్లో భారత ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. గల్ఫ్ సంక్షోభం ప్రభావం కేవలం పెద్ద పరిశ్రమలపైనే కాకుండా రైతులపై కూడా పడుతున్నది. ముఖ్యంగా దక్షిణాది కొబ్బరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు కొబ్బరి సాగుకు ప్రసిద్ధి. ఈ రాష్ట్రాల నుంచి గల్ఫ్ దేశాలకు పెద్ద మొత్తంలో కొబ్బరి ఎగుమతి అవుతుంది. యుద్ధం కారణంగా ఎగుమతులు నిలిచిపోవడంతో కోట్లాది రూపాయల విలువైన కొబ్బరి కంటెయినర్లు ముంబై, చెన్నై, తూత్తుకూడి పోర్టుల్లోనే నిలిచిపోయాయి. యుద్ధం తాత్కాలిక సమస్యలా కనిపించినా దీని ప్రభావం చాలాకాలం ఉంటుంది. స్టాక్ మార్కెట్‌లో అస్థిరత పెరుగుతుంది. పెట్టుబడిదారులు కొత్త పెట్టుబడులు పెట్టడానికి భయపడతారు. విమానయాన రంగానికి కూడా భారీ నష్టం వాటిల్లుతుంది. కార్ల్ వాన్ క్లాజ్‌విట్జ్ అనే జర్మన్‌లోని ప్రష్యన్ సైనిక కమాండర్ 'యుద్ధం అనేది రాజకీయాలను ఇతర మార్గాల ద్వారా కొనసాగించడమే' అని అన్నాడు.యుద్ధ పరిస్థితులు ఏర్పడితే సముద్ర మార్గాలు ప్రమాదకరంగా మారుతాయి. గల్ఫ్ దేశాల మరో ముఖ్యమైన అంశం అక్కడ పనిచేస్తున్న లక్షలాది భారతీయులు. గల్ఫ్ ప్రాంతంలో నిర్మాణ రంగం, సేవా రంగం, ఆయిల్, గ్యాస్ పరిశ్రమల్లో పెద్ద సంఖ్యలో గణనీయమైన భాగం గల్ఫ్ దేశాల నుంచే వచ్చింది. గల్ఫ్ ప్రాంతంలో జరిగే యుద్ధ ప్రభావం చమురు ధరల నుంచి ప్రారంభమై ఎగుమతులు, ఉద్యోగాలు, కుటుంబాల ఆదాయం వరకు అనేక స్థాయిల్లో భారత ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. గల్ఫ్ సంక్షోభం ప్రభావం కేవలం పెద్ద పరిశ్రమలపైనే కాకుండా రైతులపై కూడా పడుతున్నది. ముఖ్యంగా దక్షిణాది కొబ్బరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు కొబ్బరి సాగుకు ప్రసిద్ధి. ఈ రాష్ట్రాల నుంచి గల్ఫ్ దేశాలకు పెద్ద మొత్తంలో కొబ్బరి ఎగుమతి అవుతుంది. ఈ వాక్యం ప్రపంచ రాజకీయాల సారాంశాన్ని చెప్పేస్తుంది. దేశాలు తమ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను సాధించడానికి యుద్ధాన్ని ఒక సాధనంగా ఉపయోగిస్తాయి. కానీ యుద్ధం ప్రారంభించిన దేశాలు చివరికి సాధారణ ప్రజల జీవితాలను నాశనం చేస్తాయి. యుద్ధం అనేది కేవలం సైనికుల మధ్య జరిగే పోరాటం మాత్రమే కాదు, అది సామాన్య ప్రజల జీవన విధానాన్ని పూర్తిగా మార్చే సంఘటన.

# మహిళలు మార్పుకు నాయకులు కావాలి

**"బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు" మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 14**

గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు, ఉద్యోగ సృష్టికర్తలు కావాలి. "బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు" సాగిన తన జీవిత ప్రయాణం ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబిస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సాధించే మార్పే శాశ్వతమని ఆమె అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, కాలక్రమంలో అదే కోర్టులో న్యాయవాదిగా వాదనలు వినిపించిన సందర్భం తన జీవితంలో కీలక మలుపుగా నిలిచిందని గుర్తుచేశారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన "షీ స్పార్క్ 2026 (షేస్పర్క్ 2026)" కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క శనివారం నాడు పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆమె




తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని చెప్పారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని "బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు" అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క తెలిపారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (సెర్ప్ ) ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా (ఎస్ ఏచ్ జి ఎస్) ఏర్పడి సామాజిక-ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నారని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన "ఇందిరా మహిళా శక్తి బజార్" ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించారని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క తెలిపారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని, సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన యువర్ స్టోరీ సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.

# అనారోగ్యానికి గురైన వ్యక్తికి అండగా నిలిచిన జోగన్న



**వెల్దండ మార్చి 14 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక) :**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన బిట్టి యాదయ్య ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కానుగుల జోగయ్య కన్యాకుమారి బాధితుడిని పరామర్శించి ఆసుపత్రికి ఖర్చులకు గాను తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సిరసనగండ్ల శేఖర్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీలు లింగం, చలి చీమల జ్యోతి నిరంజన్, నాయకులు శేఖర్, మట్ట శ్రీను, గొడుగు శివ, గణేష్, సైదులు, భాస్కర్, శ్రీకాంత్, వారణాసి శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో.. మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్



**మాడ్గుల్ మార్చి 14 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**

రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ మండలం అవురుపల్లి , నల్లవారిపల్లి శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి జాతరకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వరరావు, అవురుపల్లి సర్పంచ్ పోచయ్య, మాడ్గుల్ మాజీ సర్పంచ్ అంబాల జంగయ్య, మాజీ సర్పంచ్ గౌర్రె పవన్ కుమార్ రెడ్డి, డాక్టర్ అఖిల్, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, యాదయ్య, పాలకూర రాజు గౌడ్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రాజా వర్ధన్ రెడ్డి, తిరుపతయ్య, వెంకటయ్య, మాజీ ఎంపిటిసి లాలయ్య గౌడ్, అంజలాపూర్ సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్, నాయకులు విజయభాస్కరరావు, వంశీ, తరుణ్, అశోక్, చెన్నకేశవనాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంద్రానగర్‌లో ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం







**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఇంద్రానగర్‌లో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపకులు, ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. మల్లప్పన్న ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ నిరంతరం పోరాడుతున్న నిజాయితీ గల నాయకుడని వారు పేర్కొన్నారు. యువతకు ఆయన ఆదర్శమని, సమాజంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో జనసేన పార్టీ పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రేణు వర్మ, మండల అధ్యక్షుడు తాహేర్వలి, నాయకులు హరిబాబు, గాజుల రాజశేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మార్క్స్ ఆశయ సాధనకు అంకితమవ్వాలి

**వర్ధంతి కార్యక్రమంలో సిఐటియు**



మానవాళి సమస్యలకు పెట్టుబడిదారీ విధానం పరిష్కారం చూపలేదని, సోషలిజం ద్వారానే అది సాధ్యపడుతుందని చెప్పిన కారల్‌మార్క్స్ ఆశయ సాధనకు కార్మికవర్గం అంకితమవ్వాలని సిఐటియు నేతలు తెలిపారు. కార్మికవర్గ సిద్ధాంతకర్త కారల్‌మార్క్స్ 143వ వర్ధంతి కార్యక్రమం సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా మార్క్స్ చిత్రపటానికి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజరుకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు యూనియన్ నాయకులు మాట్లాడారు. ప్రపంచ మానవాళి విముక్తి సోషలిజం ద్వారానే సాధ్యమని నిరూపించిన మహామేధావి మార్క్స్ అని కొనియాడారు. ప్రస్తుతం అమెరికా సామ్రాజ్యవాదం బరితెగించి ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్‌పై దాడి చేయడం దుర్మార్గపూరితమని విమర్శించారు.

# ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికపై సర్పంచులకు శిక్షణా కార్యక్రమం

**ములుగు: జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 14**

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 99 రోజుల ప్రగతి ప్రణాళిక నేపథ్యంలో గ్రామ స్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు మరియు ప్రజలకు మెరుగైన సేవలందించే విధానాలపై ములుగు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి కొమురయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో మండలంలోని గౌరవ సర్పంచులు, మండల పరిషత్ అధికారులు మరియు



వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాల ప్రగతిని సమీక్షిస్తూ ప్రజాపాలన కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో ప్రయోజనాలు అందేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలని మండల ప్రత్యేక అధికారి సర్పంచులకు సూచించారు. అలాగే గ్రామాల్లో ఎదురయ్యే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు మరియు డి ఆర్ డి ఓ ములుగు అధికారి పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com